

విస్తృతంగా... నీటి కుంటలు

- ఉపాధి హామీ పథకం కింద పనులు
- 32 వేల నీటి కుంటల నిర్మాణ లక్ష్యం
- ప్రతి గ్రామానికి పది చొప్పున మంజూరు

- రైతులకు మేలు చేసేలా నిర్మాణం
- వేసవిలో పనులు పూర్తి చేయాలని ఆదేశాలు
- బాపట్ల జిల్లా ముందంజ.. పూర్తిగా వెనుబడిన పల్నాడు



రొంపిచర్ల : విప్పర్లపల్లిలో నీటి కుంటను పరిశీలిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

భూగర్భ జలాల పరిరక్షణకు ప్రభుత్వం నడుంకట్టింది. వేసవిలో ఉపాధి కూలీలకు పనులు పెద్దఎత్తున కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ రెండు లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు మేలు చేసేలా విస్తృతంగా సేద్యపు నీటి కుంటల నిర్మాణం చేపడుతోంది. ఈ పనులకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి నిధులను కేటాయించింది. ప్రతి గ్రామ పరిధిలో కనీసం 10 నీటి కుంటలు నిర్మించే దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలో 32 వేలు నీటి కుంటలు నిర్మించాలని లక్ష్యంగా నిర్దేశించారు. నిర్మాణ వ్యయం రూ.137.60 కోట్లు అవుతుందని అంచనా వేశారు. నీటి కుంటల నిర్మాణంలో బాపట్ల జిల్లా ముందంజలో ఉండగా పల్నాడు జిల్లా పూర్తిగా వెనుబడి ఉంది. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో నీటి కుంటల నిర్మాణాలను పెద్దఎత్తున చేపట్టారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఈ పనులకు తిలోదకాలు ఇచ్చారు. వర్షాలు కురిసిన సమయంలో నీటి కుంటల్లో నీటిని నిల్వ చేసి ఆ తదుపరి పంటలకు వినియోగించుకునే విధంగా నీటి నిర్మాణం జరుగుతోంది. ఈ మేరకు రైతులను గుర్తిస్తున్నారు. పొలంలో నీటి కుంట నిర్మాణానికి అంగీకరించేలా రైతులను చైతన్య పరుస్తున్నారు. నీటి కుంటల వల్ల పంటలకు కలిగే ప్రయోజనాలను వారికి వివరిస్తున్నారు. రైతులకు అవగాహన కల్పించి నీటి కుంటల పథకాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది. వేసవిలో ఈ పనులు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ కాలంలో వ్యవసాయ పనులు ఉండవు. దీంతో ఉపాధి కార్మికులకు వారి గ్రామంలోనే నీటి కుంట పనులు కేటాయించి వారికి ఉపాధి కల్పించే దిశగా చర్యలు చేపట్టారు. నీటి కుంటలతో భూగర్భ జలాలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. నీటి కుంటల నిర్మాణంపై గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లా పరిధిలో పెద్దఎత్తున నీటి కుంటల నిర్మాణాలకు రైతులు శంకుస్థాపనలు చేయగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

పనులు ఇలా..

- పల్నాడు జిల్లాలో 14,000 సేద్యపు నీటి కుంటలను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇప్పటికి 2,540 మంజూరు చేశారు. వీటిలో 850 కుంటల పనులు చేపట్టగా 87 పూర్తియ్యాయి. 3.43 శాతం పనులు పూర్తి చేసినట్లు డ్వామా అధికారులు తెలిపారు.
- గుంటూరు జిల్లాలో 8,500 నీటి కుంటల నిర్మాణం లక్ష్యం కాగా 584 చేపట్టి 113 పనులను పూర్తి చేశారు. నీటి కుంటల నిర్మాణం 19.35 శాతంగా నమోదైంది.
- బాపట్ల జిల్లాలో 9,500 సేద్యపు నీటి కుంటల నిర్మాణ లక్ష్యంగా కాగా ఇప్పటి వరకు 1,752 పనులు చేపట్టారు. 466 పనులు పూర్తి చేయగా 26.60 శాతం నమోదైంది.



విద్యుత్.. ఊరట

- బడుగులకు బాసటగా నిర్ణయాలు
- విద్యుత్ భారం తగ్గింపునకు చేయూత
- నేతన్నలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- గుంటూరు, పల్నాడు, బాపట్లలో 31 వేల మందికి లబ్ధి
- సోలార్ విద్యుత్‌పై బీసీలకు అదనంగా రూ.20 వేలు సబ్సిడీ

విద్యుత్ భారంతో సామాన్యులు సతమతమవుతున్నారు. గత ప్రభుత్వంలో అస్తవ్యస్త విధానాలతో ప్రజలు అల్లాడిపోయారు. ఈ క్రమంలో సామాన్యులకు విద్యుత్ భారం నుంచి ఊరట కలిగేలా ప్రభుత్వం పలు నిర్ణ యాలు ప్రకటించింది. అనేక రూ పాల్లో వారికి రాయితీలు అందిం చి ఆదుకునేందుకు ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలో ఇప్పటికే ట్రూడౌన్ చార్జీలు తగ్గించి స్వల్ప ఉపశమనం కల్పించిన ప్రభు త్వం విద్యుత్ భారాన్ని పూర్తిగా తొలగించే దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీల కు మాత్రమే ఉచిత విద్యుత్ అందుతుండగా ఇక నుంచి నేత కార్మికులకు కూడా ఆ అవకాశాన్ని అందిం చేందుకు ప్రభు త్వం కార్యాచరణ చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న పీఎం సూర్య ఘర్ పథకానికి సంబంధించి బీసీ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు సబ్సిడీని ప్రకటించింది.

గుంటూరు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): గడిచిన ఐదేళ్లుగా విద్యుత్ భారంతో అల్లాడిన బడుగు, బలహీనవర్గాలకు ప్రభుత్వం బాసటగా నిలుస్తోంది. విద్యుత్ భారాన్ని తగ్గించేందుకు పలు రూపాల్లో ఉపశమన చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో చేనేత కార్మికులకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ మగ్గాలకు నెలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయనున్నది. ఈ ఉచిత విద్యుత్ స్కీము ద్వారా గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అత్యధిక సంఖ్యలో చేనేత కార్మికులు ప్రయోజనం పొందనున్నారు. గుంటూరు జిల్లాలో 11 వేలు, పల్నాడు జిల్లాలో 3 వేలు, బాపట్ల జిల్లాలో 17 వేల కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం వేసిన లెక్కల ప్రకారం ఈ సంఖ్య 20వేల లోపు మాత్రమే ఉంది. నేతన్న నేస్తం భారం తగ్గించుకోవడానికి నిబంధనల పేరుతో నేతన్నల సంఖ్యను భారీగా తగ్గించింది. ఆ కారణంగా నాడు అనేక మంది నేతన్న నేస్తం ప్రయోజనాన్ని కోల్పోయారు. నేడు ఉచిత విద్యుత్ ప్రయోజనానికి దూరమయ్యే ప్రమాదమూ కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సర్వే చేసి అర్హులైన నేతన్నలందరికీ ఉచిత విద్యుత్ సదుపాయాన్ని కల్పిస్తామని చెబుతోంది. కాగా మూడు జిల్లాల్లో పవర్‌లూమ్ మగ్గాలు పదుల సంఖ్యలోనే ఉన్నాయి. వారికి నెలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తారు.

సూర్యఘర్‌కు మరింత సబ్సిడీ..

పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించడం కోసం కేంద్రం ప్రవేశ పెట్టిన పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకానికి రాష్ట్ర ప్రభుత్వం అదనపు ప్రోత్సాహకాన్ని అందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు ఇప్పటికే 2 కిలో వాట్ల సోలార్ ప్లాంట్లను ఉచితంగా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్న ప్రభుత్వం, బీసీ వర్గాలకు అదనపు సబ్సిడీని ప్రకటించింది. డ్వాక్రా గ్రూపు మహిళల్లో అవగాహన కల్పిస్తూ, వారిని సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే దిశగా ప్రోత్సహిస్తున్నారు. పీఎం సూర్యఘర్ పథకానికి 2 కిలో వాట్ల ప్లాంటు ఏర్పాటుకు రూ.లక్షా 20 వేలు ఖర్చవుతుంది. అందులో కేంద్రం రూ.60 వేలు సబ్సిడీగా ఇస్తోంది. ఈ సబ్సిడీకి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అదనంగా మరో 20 వేలు సబ్సిడీ ఇస్తోంది. దీంతో రూ.30, 40 వేల రుణంతో బడుగులు సోలార్ ప్లాంటు ఏర్పాటు చేసుకోవచ్చు. మూడు జిల్లాల్లో 10 లక్షల కుటుంబాల వరకు ఈ ప్రయోజనం కలిగే వీలుంది. పక్కా ఇల్లు ఉన్న వారిని ప్రోత్సహించేందుకు డ్వాక్రా సంఘాలను భాగస్వాములను చేశారు. మహిళల్లో అవగాహన కల్పించి గ్రూపుల ద్వారా రుణాలు అందించి సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు అధికారులు కృషి చేస్తున్నారు. సొంత ఇళ్లు లేనివారికి ప్రభుత్వం ఇచ్చే ఇళ్లతోపాటు సోలార్ ప్లాంటును కూడా అనుసంధానం చేస్తే మరింత ఎక్కువ మందికి లబ్ధి చేకూరుతుంది.

30న అమరావతిలో పీ-4 ప్రారంభోత్సం

ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్న అధికారులు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

తుళ్లూరు(వెలగపూడి), మార్చి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోన్న ప్రజలు, ప్రైవేటు భాగస్వామ్యం పీ4 ప్రారంభ కార్యక్రమాన్ని 30న ఉగాది రోజున సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. రాజధాని అమరావతి వేదికగా జరిగే ఈ కార్యక్రమానికి వెలగపూడి అసెంబ్లీ సచివాలయం వెనక 50 ఎకరాలను ఎంపిక చేయగా ఇక్కడ ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆదివారం ఆయా పనులను గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. అంతక ముందు సచివాయంలో ఈ నెల 25, 26 తేదీల్లో జరిగే కలెక్టర్ల సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన నాగలక్ష్మి అధికారులకు పలు సూచనలు చేశారు. వచ్చే నెల మూడో వారంలో ప్రధాని మోదీ రాజధాని పనులకు శంకుస్థాపన చేయనున్నారని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దీంతో సచివాలయం ఒకటో భవనం వెనక ఈ-6, ఎన్-9 రోడ్డు జంక్షన్‌లో 200 ఎకరాల ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ప్రొటోకాల్ డైరెక్టర్ మోహన్‌రావు, జడ్పీ సీఈవో జ్యోతిబసు, డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి, పౌర సరఫరాల అధికారి కోమలి పద్మ, జిల్లా ఉపాధి కల్పనాధికారి దుర్గాభాయ్, తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ, తహసీల్దార్లు సుజాత, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, పక్కన పద్మశ్రీ డాక్టర్ గోపాలకృష్ణ గోఖలే

ఇప్పటికీ ప్రభుత్వాస్పత్రులపైనే నమ్మకం

- కార్పొరేట్ ఆస్పత్రులను నమ్మడం లేదు : డాక్టర్ గోఖలే
- ఐఎంఏ ఆధ్వర్యంలో గోఖలేకు మంత్రి సత్యకుమార్ సత్కారం

గుంటూరు మెడికల్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): 'ఎన్ని హంగులు, ఆర్భాటాలు ఉన్నా.. ఎంత పెద్ద డాక్టర్లు ఉన్నా.. ప్రజలు కార్పొరేట్ ఆస్పత్రులను విశ్వసించడం లేదు. ఇప్పటికీ వారు ప్రభుత్వాస్పత్రులనే నమ్ముతున్నారు..' అని పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఆళ్ల గోపాలకృష్ణగోఖలే తెలిపారు. గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రిలో ఎనిమిది నెలల్లో 115 గుండె ఆపరేషన్లు చేసినందుకు ఐఎంఏ ఆధ్వర్యంలో జింకానా ఆడిటోరియంలో డాక్టర్ గోపాలకృష్ణగోఖలేను, జీజీహెచ్ కార్డియాక్, సీటీ సర్జన్లను ఆదివారం సన్మానించారు. గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రిలో 600 మందికి ఉచితంగా గుండె ఆపరేషన్లు చేసి వారి ప్రాణాలను డాక్టర్ గోఖలే కాపాడినట్లు మంత్రి సత్యకుమార్ ప్రశంసించారు. గోఖలే స్ఫూర్తితో ఇతర వైద్యులు సమాజ సేవకు ముందుకు రావాలన్నారు.

త్వరలో కాలేయ మార్పిడి ఆపరేషన్లు..

గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో త్వరలో కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. డాక్టర్ గోఖలే సాయంతో విజయవాడ ప్రభు త్వాస్పత్రిలో కూడా గుండె ఆపరేషన్లు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఐఎంఏ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఉప్పలపాడు, కాకాని గ్రామాలను దత్తత తీసుకుంటున్నట్లు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జీ నందకిషోర్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఎన్ కిషోర్, జీఎంసీ ప్రిన్సిపాల్ సుందరాచారి, జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ, విభాగాధిపతులు ఎన్ శ్రీకాంత్, హరికృష్ణమూర్తి, పోలయ్య, ఐఎంఏ నగర కార్యదర్శి సాయికృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీ సేవకుమార్, సీ రాధికరాణి, అమర్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.24	సహరి : 4.52
(సోమవారం సాయంత్రం)	(మంగళవారం ఉదయం)

కేంద్ర, రాష్ట్రాల సహకారంతో మరింత అభివృద్ధి

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

కొల్లిపర, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నిధులను తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయనున్నట్లు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రం కొల్లిపర సమీపంలో రేపల్లె బ్యాంక్ కెనాల్‌పై రూ. 4.19 కోట్లతో నిర్మించనున్న హైలెవల్ నూతన వంతెన నిర్మాణానికి రాష్ట్ర మంత్రి మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లతో కలిసి పెమ్మసాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్ర



వంతెన నిర్మాణానికి సంబంధించి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి

శేఖర్ మాట్లాడుతూ మనోహర్ గెలవడం వలన ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందనునట్లు చెప్పారు. రైతులకు ఉపయోగపడే విధంగా డొంకరోడ్లను కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఈ వంతెన నిర్మాణం జరిగితే కొల్లిపర, తూములూరు, చివలూరు, అత్తోట తదితర గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగం అన్నారు. మే నెల చివరి నాటికి ఈ వంతెన నిర్మాణం కచ్చితంగా పూర్తి చేయాలని అధికారులు, సంబంధిత కాంట్రాక్టులకు ఆదేశించడం జరిగిందన్నారు. కొద్ది రోజుల్లో రూ. 20 కోట్లతో డొంకరోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తానని ప్రకటించారు. డొంకరోడ్ల నిర్మాణానికి పవన్‌కల్యాణ్ రూ. 10కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మనోహర్, పెమ్మసాని ఇద్దరి అనుభవంతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి, సర్పంచ్ పిల్లి రాధిక, తహసీల్దార్ సిద్ధార్థ, ఎంపీడీవో విజయలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, దుగ్గిరాల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు యర్రు వెంకయ్యనాయుడు, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, కూటమి నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి, భీమవరపు కిశోర్‌రెడ్డి, అడపా నారాయణరెడ్డి, కట్టా శ్రీహరిరెడ్డి, అద్దంకి వేణుగోపాల్, దాసరి నరసయ్య, పెరిగల రాంబాబు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం ఆదివారం నాటికి 520.10 అడుగులు ఉంది. ఇది 149.45 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 7033 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 6791 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 15,624 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

కొనుగోళ్లు ఫుల్... ధరలు డల్

- మిర్చికి గుంటూరు ఏఎంసీలో పెరగని ధర
- మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ధరకి అటు ఇటుగానే రైతుకు చెల్లింపు
- ఎక్స్‌పోర్టు డిమాండ్ ఉన్నప్పటికీ ఎందుకు రేటు రావడం లేదో?

గుంటూరు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): గత రెండున్నర నెలల నుంచి మిర్చియార్డులో వాణిజ్యం జరిగిన ప్రతీ రోజు లక్షా 20 వేల టిక్కీలు చొప్పున కొనుగోళ్లు జరుగుతూనే ఉన్నాయి. వీటిల్లో ఎక్స్‌పోర్టు వెరైటీ అయిన తేజ 50 శాతం పైగానే మార్కెట్‌ని ఆక్రమిస్తున్నది. నిత్యం చెన్నై పోర్టుకి ఇక్కడి నుంచి కంటైనర్లు బయలుదేరి వెళుతున్నాయి. దేశీయంగా ఎర్రరంగు కారం కోసం వినియోగించే 341 వెరైటీకి మంచి డిమాండ్ ఉన్నది. బ్యాడిగి, షార్క్ వంటి రకాల మిర్చిలు కూడా అమ్ముడౌతున్నాయి. దీనిని పరిగణనలోకి తీసుకుంటే మిర్చికి డిమాండ్ ఉందన్న విషయం సుస్పష్టం. అయినప్పటికీ రైతు ఆశించిన ధర రావడం లేదు. క్వింటాల్ రూ.11,500లకు అటు ఇటుగానే విక్రయించుకోవాల్సిన పరిస్థితి. గతంలో డిమాండ్ ఉంటే రేటు పెరిగేది. అలాంటిది ఈ ఏడాది సీజన్ మొదలుకుని ధర ఒకే విధంగా స్థిరంగా కొనసాగుతుండటం ఎవ్వరికీ అంతుచిక్కడం లేదు. ఫలాన కారణం వలన రేటు పెరగడం లేదని అటు మార్కెటింగ్ అధికారులు, ఇటు మిర్చి వర్తకులు ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారు.

ఈ ఏడాది మిర్చి సీజన్ జనవరి నెలలో సంక్రాంతి పండగ తర్వాత ప్రారంభమైంది. ప్రతీ శని, ఆదివారం, పండగ రోజు సెలవుదినాలు తీసేస్తే దాదాపుగా 50 రోజులకు పైగానే మిర్చియార్డులో వాణిజ్యం జరిగింది. ఈ నేపథ్యంలో 60 నుంచి 65 లక్షల మిర్చి టిక్కీల వరకు విక్రయాలు జరిగాయి. అధికారిక గణాంకాల ప్రకారం యార్డులో ప్రస్తుతానికి 51 వేల మిర్చి టిక్కీలు మాత్రమే నిల్వ ఉన్నాయి. మరోవైపు కోల్డ్‌స్టోరేజ్‌లలో 60 శాతం మేరకు ఖాళీ ఉన్నది. చెన్నై నుంచి నిత్యం కంటైనర్లు వచ్చి లోడింగ్ చేసుకోవడాన్ని పరిశీలిస్తే చైనాకు ఎగుమతులు ఆశాజనకంగానే ఉన్నాయి. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో రైతులు మిర్చిని ఇక్కడికి తీసుకొస్తున్నారంటే కొనుగోళ్లు జరుగుతుండటం వలనేనన్న విషయం తేలిపోతున్నది. మిర్చికి ఉన్న డిమాండ్‌ని ఈ పరిణామాలు, పైన పేర్కొన్న గణాంకాలే కళ్లకు కడుతున్నాయి. ఇంత డిమాండ్ ఉంటే ధర కనీసం క్వింటాల్‌కు రూ. 16 వేలు దాటిపోవాలి. అలాంటిది రూ. ఐదు వేలు తక్కువగా రూ. 11 వేల వద్ద ఊగిసలాడుతున్నది.

వ్యాపారస్థులు, అధికారుల అభిప్రాయం ఇలా...

గత రెండేళ్లలో మిర్చికి అధిక ధర వస్తుందని ఆశించి రైతులు, వ్యాపారస్థులు మిర్చిని కొనుగోలు చేసి కోల్డ్‌స్టోరేజ్‌లలో నిల్వ చేశారు. అయితే వారి అంచనాలకు విరుద్ధంగా మార్కెట్ పెరగలేదు. ఈ అనుభవంతో ప్రస్తుత సీజన్‌లో రైతులెవ్వరూ కూడా కోల్డ్‌స్టోరేజ్‌లలో నిల్వచేసి ధర పెరగడాని కోసం ఎదురు చూడటం లేదు. వ్యాపారస్థులు కూడా పెద్దగా స్టాకు పెట్టుకోవడం లేదు. ఈ కారణాలతోనే ధరలు పడిపోయాయని వ్యాపారస్థులు, అధికారులు ఒక అంచనాకొచ్చారు.

మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ అమలు చేయలేని పరిస్థితి

మిర్చికి ధర పడిపోవడంతో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు విజ్ఞప్తి మేరకు సీఎం చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వానికి నివేదించారు. దీంతో కేంద్ర ప్రభుత్వం మార్కెట్ ఇంటర్ వెన్షన్ స్కీం కింద మిర్చి కనీస మద్దతు ధరని రూ. 11,781గా నిర్ణయించింది. అయితే ఇందుకు పలు నిబంధనలను పొందుపరిచింది. ఈ-క్రాప్‌లో రైతు పేరు, విస్తీర్ణం, మిర్చి సాగు చేసిన వెరైటీ తప్పక నమోదై ఉండాలని స్పష్టం చేసింది. అలానే తేమ శాతం, మిరపకాయల పొడవు ఎంత ఉండాలి వంటి నిబంధనలు పెట్టడంతో రైతులు ఆ స్కీమ్ గురించి పట్టించుకోవడం లేదు. మరో ప్రత్యామ్నాయం లేకపోవడంతో తమకు క్వింటాల్ రూ. 11,500 ధర వచ్చినా చాలన్న ధోరణితో విక్రయించేస్తున్నారు.



చెన్నై నుంచి వచ్చిన కంటైనర్‌కి చైనాకి ఎగుమతి అయ్యే మిర్చిని లోడింగ్ చేస్తున్న కార్మికులు

ఆధునిక యంత్రాలతో అమరావతి పనులు

మంగళగిరి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): అమరావతి నిర్మాణానికి రమారమి రూ.50 వేల కోట్లకు పైగా నిధులు సమకూరాయి. మరికొద్ది రోజుల్లో అమరావతిలో ఎటుచూసినా నిర్మాణ పనుల సందడి కనిపించబోతుంది. ఈ క్రమంలో 15 రోజుల నుంచే ఈ హడావిడి తాలూకు సన్నాహక సందడి పలుచోట్ల కనిపిస్తోంది. ఈ క్రమంలో అమరావతిలో భారీ యంత్రాలు, ఎన్నడూ చూడని సరికొత్త రకాల పనిముట్లు, అత్యంత కఠినమైన, భారమైన పనులను చాలా సులువుగా చేయగల సామాగ్రి చూపరులకు కనువిందు చేస్తున్నాయి. సరిగ్గా ఈ తరహా యంత్ర పరికరమే పై ఫొటోలో కనిపిస్తున్న సాధనం. దీనిని టబ్ గ్రైండర్ అని అంటారు. ప్రస్తుతం రాజధానిలో చాలా చోట్ల ముళ్లకంపలు, పలు రకాల చెట్లు ఏపుగా పెరిగాయి. వాటిని తొంభై శాతం వరకు తొలగి స్తూ జంగిల్ క్లియరెన్స్ చేశారు. అలా తొలగించిన మొక్కల తాలూకా కంపలను పొక్లెయినర్ల సాయంతో ఈ టబ్ గ్రైండర్‌లో వేస్తున్నారు. ఈ గ్రైండర్ ఈ కంపలను చిన్న చిన్న ముక్కలుగా చేసి పొడి రూపంలోకి మార్చేస్తోంది. ఈ పౌడర్‌ను లారీల ద్వారా థర్మల్ పవర్ స్టేషన్లకు తరలిస్తున్నారు. అక్కడ బొగ్గుతో ఈ పౌడర్‌ను కలిపి తద్వారా విద్యుదుత్పత్తిని చేస్తారని చెప్తున్నారు. ఈ పౌడర్‌తో పలు రకాల పేపర్లను, ప్యాకింగ్ చేసే ఉపకరణాలను తయారు చేస్తారని తెలిసింది.



మొక్కలు, ముళ్ల కంపలను పౌడర్‌గా మారుస్తున్న టబ్ గ్రైండర్

శ్రీబగళాముఖి అమ్మవారి సన్నిధిలో జడ్జిలు రమాదేవి, వెంకటేశ్వరరావు

పిట్టలవానిపాలెం, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : రైల్వేకోర్టు జడ్జి పి.రమాదేవి, నూజివీడు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి.వెంకటేశ్వరరావు దంపతులు ఆదివారం శ్రీబగళాముఖి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ సాంప్రదాయం ప్రకారం వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈసందర్భంగా రైల్వేకోర్టు జడ్జి పి.రమాదేవి, నూజివీడు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి.వెంకటేశ్వరరావు దంపతులను సత్కరించి అమ్మవారి జ్ఞాపికను అందజేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ సహాయకులు కె.శ్రీనివాసరావు, రాజేంద్ర, ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వరరావు దంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి

మాజీ సైనిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా సాంబశివరావు

కర్లపాలెం, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం మండలంలోని నల్లమోతువారిపాలెంకు చెందిన ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు ఆదివారం విజయవాడలో జరిగిన మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలలో భారీ మెజార్టీతో విజయం సాధించారు.



తాండ్ర సాంబశివరావును అభినందిస్తున్న పలు జిల్లాల సైనిక సంక్షేమ సంఘం నాయకులు

తాండ్ర సాంబశివరావు మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతూ జిల్లాలోని మాజీ సైనికుల అభ్యున్నతికి విశేష కృషిచేశారు. రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్ష ఎన్నికలలో పోటీలో నిలిచి ప్రత్యర్థి గరిమెళ్ళ శివనాగేశ్వరరావుపై భారీ మెజార్టీతో సాధించారు. సాంబశివరావు మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్రఅధ్యక్షులుగా విజయం సాధించటం పట్ల బాపట్లజిల్లాలోని మాజీ సైనికులే కాకుండా రాష్ట్ర నలుమూలలలో ఉన్న మాజీ సైనికులు సాంబశివరావుకు అభినందనలు తెలిపారు. సాంబశివరావు గెలుపు మాజీ సైనికులందరదని బాపట్ల మాజీ సైనికులు కొనియాడారు. విజయం సాధించిన తాండ్ర సాంబశివరావును రాష్ట్రంలోని అన్ని జిల్లాల మాజీ సైనిక సంక్షేమసంఘం నాయకులు దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

పట్టాలు తప్పిన నరసపూర్ - గుంటూరు రైలు

గుంటూరు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): రైలుపట్టాల మీదకు హఠాత్తుగా పశువులు రావడంతో నరసపూర్ నుంచి గుంటూరుకు వస్తున్న నంబరు. 67247 రైలు మంగళగిరి - నంబూరు మధ్యన పట్టాలు తప్పింది. ఈ రైలు ఆదివారం సాయంత్రం 6.50కి మంగళగిరికి చేరుకొని 6.54కి బయలుదేరిన కాసేపటికే పట్టాలు తప్పింది. దీంతో రైల్వే అధికారులు, సిబ్బంది క్రేన్లతో రైలుని తిరిగి పట్టాలపైకి తీసుకొచ్చారు. అనంతరం నంబూరుకు 7.50కి చేరుకొని రాత్రి 8.35కి గుంటూరుకు చేరుకొన్నది. దీంతో 17202 సికింద్రాబాద్ - గుంటూరు గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ని విజయవాడ వరకే నడిపి పాక్షికంగా విజయవాడ - గుంటూరు మధ్యన రద్దు చేశారు. అలానే నంబరు. 57202 గుంటూరు - విజయవాడ ప్యాసింజర్‌ని పూర్తిగా రద్దు చేశారు. నంబరు. 07029 అగర్తల - సికింద్రాబాద్ రైలుని విజయవాడలో మూడు గంటలకు పైగా నిలిపేశారు. అలానే బెంగళూరు సిటీకి వెళ్లాల్సిన ప్రశాంతి, హుబ్లీకి బయలుదేరిన అమరావతి ఎక్స్‌ప్రెస్‌లను కూడా విజయవాడలో నిలిపి మరమ్మతులు చేశాక రాత్రి 11 గంటల సమయంలో గుంటూరుకు తీసుకొచ్చారు.

కోడి పందాల స్థావరంపై పోలీసుల దాడి


8 ద్విచక్ర వాహనాలు, రెండు కోడి పుంజుల స్వాధీనం

కొల్లూరు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : కోడి పందాల స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. ఆదివారం మండల పరిధిలోని తాడిగిరిపాడు గ్రామ డొంకలో కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ ఏడుకొండలుకు సమాచారం అందడంతో సిబ్బందితో ఆకస్మిక దాడి చేశారు. పందెం రాయుళ్లు పరారు కాగా, 8 ద్విచక్ర వాహనాలు, రెండు కోడి పుంజులు, ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. పందెం రాయుళ్లను గుర్తించి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తుతెలియని మహిళ దారుణహత్య

తాడేపల్లి(కొలనుకొండ)మార్చి 23 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం కొలనుకొండ సమీపంలో హైవే పక్కన గుర్తుతెలియని మహిళ దారుణ హత్యకు గురైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. సదరు మహిళను గొంతుకోసి హతమార్చినట్లు తెలుస్తోంది. మృతురాలు కొద్దిరోజులుగా హైవేరోడ్డువద్ద వ్యభిచారవృత్తి నిర్వహిస్తున్న మహిళని స్థానికులు చెబుతున్నారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు ఆధారాలు సేకరించి విచారణ చేపడుతున్నారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ప్రభుత్వాసుపత్రికి తరలించి హత్యకేసుగా నమోదు చేశారు.

అనుమానాస్పదస్థితిలో వివాహిత మృతి



సౌందర్య(ఫైల్)

తాడేపల్లి(కుంచనపల్లి),మార్చి 23(ఆంధ్రజ్యోతి): భర్త వేధింపులు తాళలేక కుక్కమళ్ల సౌందర్య(26) అనే వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. కుంచనపల్లి గ్రామానికి చెందిన నల్లమలపు సంజీవరావు, విజయకుమారి దంపతులకు ముగ్గురు కుమారులు, కుమార్తె. సంజీవరావు వృత్తిరీత్యా ముంబైలోని హార్బర్‌లో ఉద్యోగం చేస్తూ ఇటీవల రిటైరయ్యారు. ముగ్గురు కుమారులకు వివాహం కావడంతో ఎవరికివారు వేరుకాపురాలు ఉంటున్నారు. కూతురు సౌందర్యను బీఎస్సీ కంప్యూటర్స్ చదివించాడు. 2022లో అదేగ్రామానికి చెందిన కుక్కమల్ల రాజు అనే యువకుడిని ప్రేమించి పెళ్లిచేసుకుని తల్లిదండ్రులకు దూరంగా ఉంటోంది. ఇటీవల ప్రాతూరులోని ఎమి ఇంటర్నేషనల్‌స్కూల్‌లో సౌందర్య టీచర్‌గా పనిచేస్తోంది. సౌందర్యను భర్త రాజు, కుటుంబసభ్యులు కట్నం తేలేదని తరచూ డబ్బుకోసం వేధించేవారు. భర్త తనను వేధిస్తున్నాడని సౌందర్య తండ్రి సంజీవరావుకు శనివారం ఫోన్‌చేసి చెప్పింది. ఆదివారం ఉదయం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని తెలియడంతో సంజీవరావు, కుమారులు మంగళగిరి ఎయిమ్స్‌కు వెళ్లడంతో అప్పటికే సౌందర్య మృతి చెందిందని వైద్యులు తెలిపారు. భర్త, కుటుంబసభ్యుల వేధింపులతోనే తన కుమార్తె మృతి చెందిందని తండ్రి కన్నీరుమున్నీరయ్యాడు. సంజీవరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అసైన్డ్‌భూములలో అక్రమంగా లాడ్జిల నిర్మాణం

కబ్జా చేస్తున్నా పట్టించుకోని అధికారులు

బాపట్ల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న సూర్యలంక సముద్రతీరంలో అక్రమ కట్టడాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పర్యాటకుల అవసరాన్ని గుర్తించి కొంతమంది వ్యాపారులు అసైన్డ్‌భూములను కొనుగోలు చేసి మరికొందరు లీజుకు తీసుకుని ఇంకొందరు ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన అక్రమ కట్టడాల పరంపర నేటికీ కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే అనేక లాడ్జిలు ఇక్కడ వెలిశాయి. పర్యాటకేంద్రంగా ప్రసిద్ధిగాంచిన ఈప్రాంతంలో ప్రభుత్వం లాడ్జిలను అందుబాటులోకి తీసుకురాకపోవటం, పర్యాటకులకు సరైన సౌకర్యాలు కల్పించకపోవటంతో ప్రైవేట్ లాడ్జిలవైపు చూస్తున్నారు. దీనిని వ్యాపారంగా మల్చుకుని అనేకమంది అక్రమంగా లాడ్జిలు నిర్మించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఇదేప్రాంతంలో మరో లాడ్జి నిర్మాణం చేపట్టటంతో స్థానికులు నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. అయినప్పటికీ పంచాయతీరాజ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవటంలేదు. దీనిపై వెంటనే చర్యలు తీసుకుని అక్రమకట్టడాలకు అడ్డుకట్టవేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాగా ఈవిషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి విజయసారధిని వివరణ కోరగా తొలుత ఇసుక పక్కకు వెళ్ళిపోతుందని చెప్పి చుట్టూ ప్రహరీ నిర్మించుకున్న వ్యక్తులు ఆదివారం సెలవు కావటంతో నిర్మాణాలు ప్రారంభించినట్లు తెలిసిందన్నారు. వెంటనే వెళ్ళి నిర్మాణాలు నిలుపుదల చేసినట్లు తెలిపారు.



సూర్యలంక సముద్రతీరంలో అక్రమంగా నిర్మిస్తున్న లాడ్జి

అమ్మవారి జాతరకు పోటెత్తిన భక్తులు

దుర్గి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని అడిగొప్పుల శివారులో వేంచేసియున్న నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి జాతరను వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి ఆదివారం లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య పూజలు జరిపారు. అమ్మవారి పల్లకి సేవ అలరించింది. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్వచ్ఛంద సంస్థలు అల్పాహారం, మంచినీరు అందించాయి. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మేళతాళాల మధ్య కుంకుమ బండ్లు ఊరేగింపుగా ఆలయం వద్దకు తరలిరావడం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, ఈవో సైదమ్మబాయి, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు యాగంటి వెంకటేశ్వర్లు, గురజాల డీఎస్పీ జగదీష్, చిలకలూరిపేట సీఐ సుబ్బనాయుడు, దుర్గి ఎస్ఐ సుధీర్‌కుమార్‌లు పాల్గొన్నారు.



అమ్మవారి సన్నిధిలో పొంగళ్లతో భక్తులు

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	109, 117, 128
చికెన్ విత్ స్కిన్(కిలో)	210.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	220.00

పొన్నూరులో వరుస చోరీలు

వరుసగా ఆరు దుకాణాల్లో దొంగతనం

పొన్నూరు టౌన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు పట్టణంలో ఆదివారం తెల్లవారు జామున వరుసచోరీలు అర్బన్ పోలీసులకు పెనుసవాలుగా మారాయి. పోలీస్ స్టేషన్‌లకు కూతవేటు దూరంలో వరుసగా ఐదు దుకాణాలతో పాటు మరోప్రాంతంలోనూ చోరీ సంఘటన జరిగింది. అర్బన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ప్రధాన రహదారి జీబీసీ రోడ్డు వెంట తెల్లవారుజామున 2 గంటల సమయంలో హన్సికవైన్స్, ఓ ఫైనాన్స్ కంపెనీతో పాటు, కళా టీ పాయింట్‌లో దుండగుడు షెట్టర్ తాళాలు పగులగొట్టి దుకాణాల్లోకి ప్రవేశించి చోరీలకు పాల్పడ్డాడు. అక్కడ నుంచి నిముషాల వ్యవధిలోనే పోలీస్ స్టేషన్‌కు అత్యంత సమీపంలో ఉన్న రెండు ఆటోమొబైల్స్ దుకాణాల్లో తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించడమే కాకుండా తాపీగా కౌంటర్‌ల వద్ద కూర్చొని షోరూమ్‌లలో ఉన్న నగదు, వస్తు సామగ్రి చోరీచేసినట్లు సీసీటీవీ రికార్డులలో నమోదైంది. అక్కడి నుంచి గాంధీ బొమ్మ సెంటర్‌లో ఉన్న బెల్లం కొట్ల బజారులోకి ప్రవేశించి హోల్‌సేల్ దుకాణాల తాళాలు పగులకొట్టి చోరీకి పాల్పడ్డాడు. ఈ వరస చోరీలు ఆదివారం చోటు చేసుకోవడంతో సంఘటన జరిగిన రోజు సెలవుదినం కావడంతో దుకాణ యజమానులను రప్పించి పోలీసులు చోరీ జరిగిన సొత్తుగురించి ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. ఐతే ఒకే దుండగుడు ద్విచక్రవాహనంపై సంచరిస్తూ రెక్కీ నిర్వహించి ప్రధాన రహదారి వెంట వరుస చోరీలకు పాల్పడుతుంటే నిఘా వ్యవస్థ కాని, బీటు సిబ్బంది కాని ఏం చేస్తున్నారని పట్టణ వాసులు ప్రశ్నిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం పట్టణ ప్రధాన కేంద్రం ఐలెండ్ సెంటర్‌లో రెండు వైన్‌షాపులతోపాటు ఓ సూపర్‌బజారులో ఇదేవిధంగా చోరీలు జరిగాయి. తాజాగా నిడుబ్రోలులో ఓ ప్రముఖులకు చెందిన గృహంలోకి ప్రవేశించిన దుండగులు విలువైన వస్తుసామగ్రిని దొంగతనంచేసి తాపీగా వెళ్లిపోయారు. వరుస చోరీలు జరుగుతుంటే వాటిని అరికట్టాల్సిన పోలీసులు చోద్యం చూడటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చోరీల ఉధృతి అరికట్టకపోతే ప్రజలు కష్టపడి సంపాదించుకున్న సొత్తు చోరుల పాలవుతుందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా నిఘా వ్యవస్థ నిద్రమాని వరుస చోరీలు అరికట్టాలని పట్టణ వాసులు పోలీసులను డిమాండ్ చేస్తున్నారు.



చోరీలు జరిగిన దుకాణాలను పరిశీలిస్తున్న సీఐ రవికిరణ్

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నసీర్

కాలనీల రూపురేఖలు మార్చబోతున్నాం : ఎమ్మెల్యే నసీర్

● కాకాని రోడ్డులో రూ.2 కోట్లతో సీసీ రోడ్లు, కల్వర్టులకు శంకుస్థాపన

గుంటూరు, మార్చి 23(ఆంధ్రజ్యోతి): గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సీసీ రోడ్లు, కల్వర్టుల నిర్మాణాలతో కాలనీల రూపరేఖలు మార్చబోతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరులోని పెదకాకాని రోడ్డులో ఎనిమిది కాల నీలకు సంబంధించిన సీసీ రోడ్లు, కల్వర్టుల నిర్మాణానికి ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ సుమారు వందేళ్ల క్రితం నిర్మించిన కచ్చా రోడ్లు మాత్రమే ఇప్పటికీ ఉన్నాయని, దీంతో వివిధ కాలనీల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని, ప్రాధాన్య క్రమంలో సమస్యల పరిష్కారానికి అవకాశం కల్పిస్తున్నారని వివరించారు. రూ.2 కోట్లతో సీసీ డ్రెయిన్లు, ఎనిమిది కల్వర్టులు నిర్మించబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ సజీలా, వేల్పూరు కిరణ్, కార్పొరేటర్ రిజ్వానా, చట్టు కనకారావు, అన్వర్, జబి, వేంకటేశ్వర్లు, రమేష్, విజయ్ బాబు, కోటా పిచ్చిరెడ్డి, ముప్పా శైలజ, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదాతలు కండి : డేగల



రక్తదాతలకు జ్యూస్ అందజేస్తున్న డేగల, రామ్‌చరణ్ యువసేన

గుంటూరు, మార్చి 23(ఆంధ్రజ్యోతి): రక్తదానంతో ప్రాణాలు నిలబెట్టి ప్రాణదాతలు కావచ్చని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీఈడీసీ) చైర్మన్ డేగల ప్రభాకర్ అన్నారు. ఈనెల 27న సినీ నటుడు రామ్‌చరణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రామ్‌చరణ్ యువసేన నేతలు శివకృష్ణ, సుధీర్, కోటి ఆధ్వర్యంలో పాత గుంటూరులోని సిటీ పబ్లిక్ స్కూల్లో ఆదివారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డేగల ప్రభాకర్ హాజరయ్యారు. బీఆర్ స్టేడియం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించి యువకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. డేగల ప్రభాకర్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో సుమారు 100 మంది యువత పాల్గొని రక్తదానం చేశారు. కార్పొరేటర్ యల్లావుల అశోక్, అల్లం బాజి, జనసేన నాయకులు ఎడ్ల నాగమల్లేశ్వరరావు, ఇర్రి సాయి, మాదాసు సోమశేఖర్, జడా సురేష్, దూరిసాల శ్రీనివాసరావు, మాచవరపు ప్రదీప్, సిటీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ జిడుగు శ్రీనివాసరావు, సీహెచ్ మధుసూదన్ పాల్గొన్నారు.

టెక్నాలజీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి : మన్నవ



ప్రతిభా పత్రాలు అందజేస్తున్న మన్నవ మోహనకృష్ణ

గుంటూరు, మార్చి 23(ఆంధ్ర జ్యోతి): టెక్నాలజీ అంటే మక్కువ చూపే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేశ్‌లు రాష్ట్రంలో టెక్నాలజీ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ చెప్పారు. గుంటూరులోని మలినేని లక్ష్మయ్య ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్‌బీఎల్, సీ-డాక్, జేఎన్‌టీయూకే ఆధ్వర్యంలో నిర్వహించిన 'సైబర్ సెక్యూరిటీ- ఆర్థిక నిర్ణయాల కోసం డేటా విశ్లేషణ' అనే అంశంపై ఆదివారం జరిగిన హ్యాకథాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ సాంకేతిక విప్లవంలో ఆంధ్రప్రదేశ్ నూతన ఆవిష్కరణల కేంద్రంగా రూపుదిద్దే దిశగా మంత్రి లోకేశ్ చర్యలు చేపడుతున్నారని మోహనకృష్ణ వివరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో మలినేని లక్ష్మయ్య ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

కొవిడ్ ఫైటర్ సేవలు అభినందనీయం : కమిషనర్



కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): కొవిడ్ బారినపడి మరణించిన వేలాదిమందికి ఉచితంగా దహన సంస్కారాలు చేయడం, లక్షలాదిమంది పేదలకు భోజన సదుపాయం కల్పించడం, ఆధునిక అంబులెన్స్‌తో వందలాది మందికి పలు విధాల ఆరోగ్య సేవలు అందించడం హర్షణీయమని కొవిడ్ ఫైటర్స్‌ను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కొనియాడారు. కొబాల్టుపేటలో ఆదివారం నిర్వహించిన ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన కుట్టుమిషన్లను బహూకరించి వారిని సాధికారతవైపు పురోగమించేందుకు కొవిడ్ ఫైటర్స్ కృషి చేయడాన్ని స్వాగతించారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి, కోవిడ్ ఫైటర్స్ వ్యవస్థాపకుడు పఠాన్ అల్లాబక్షు, కార్మెల్ సేవాసదన్ వ్యవస్థాపకులు జాక్ క్లమాకస్ (గోతాల స్వామి) ప్రసంగించారు. డాక్టర్ ఇబ్రహీం, డాక్టర్ ఆదం ఖాన్, రుద్ర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సుభాని, నేస్తం వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్ పాల్గొన్నారు.

కుల నిర్మూలన, సోషలిజం లక్ష్యాలుగా పోరాడుదాం

● భారతీయ అంబేద్కర్‌సేన వ్యవస్థాపక అధ్యక్షుడు శివప్రసాద్

గుంటూరు(తూర్పు), మార్చి 23(ఆంధ్రజ్యోతి): కుల నిర్మూలన, సోషలిజం లక్ష్యాలుగా పోరాటాలు కొనసాగిస్తామని భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు పీటీఎం శివప్రసాద్ తెలిపారు. స్థానిక బ్రాడీపేటలో ఓ హోటల్‌లో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక, ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర సమన్వయ కర్త దుర్గం సుబ్బారావు పూలే - అంబేద్కర్ - పెరియార్ ఆలోచన విధానంపై ప్రసంగించారు. విశిష్ట అతిథులుగా పాల్గొన్న డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీపీ మండల్- పూలే - అంబేద్కర్ -పెరియార్ విధానాలను ప్రచారం చేస్తున్నామన్నారు. ముస్లిం ఆలోచన వేదిక ఏఎం ఖాన్ అంజానీ, సామాజిక న్యాయ పోరాట సమితి వ్యవస్థకుడు పేరూరి మురళికుమార్, ప్రజాకాంక్ష ఎడిటర్ పూలతోట కృష్ణారావు, యువ పారిశ్రామికవేత్త మొండెం శ్రీనివాస్, వీసీకే పార్టీ మహిళా అధ్యక్షురాలు కే జయసుధ తదితరులు మాట్లాడారు. అనంతరం 46 మందితో నూతన రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేశారు. ఏపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉలగనాథన్ గణపతి ఎన్నికయ్యారు. పాలకుంట శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పల్లం తాతయ్య తదితరులు పాల్గొన్నారు.



ఐక్యత చాటుతున్న సంఘ నాయకులు, పాల్గొన్న ప్రముఖ వైద్యులు ఆలా వెంకటేశ్వర్లు తదితరులు

ఐక్యతతోనే విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతి

గుంటూరు(తూర్పు), మార్చి 23(ఆంధ్రజ్యోతి): ఐక్యతతోనే విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతి సాధ్యమవుతుందని గుంటూరు పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కడియాల సుబ్బారావు అన్నారు. స్థానిక అరండల్‌పేట దేశ విశ్వబ్రాహ్మణ సమాజ ప్రాంగణంలో ఆదివారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణులకు ఒక ఎమ్మెల్సీ పదవి ఇస్తామని ఇచ్చిన నారా లోకేశ్ హామీని నెరవేర్చాలని కోరారు. సమావేశంలో వెంకటప్రసాద్, సిద్దు చిరంజీవాచారి, భజరంగ్ రామకృష్ణ, కే.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బీసీలను మోసం చేసిన చరిత్ర జగన్‌ది

● కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని



వెంకట్‌తో పెమ్మసాని, ఎమ్మెల్యేలు నసీర్, మాధవి, డేగల, సజీల

గుంటూరు, మార్చి 23(ఆంధ్రజ్యోతి): బీసీలందరికీ మాయమాటలు చెప్పి మోసం చేసిన చరిత్ర జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని గ్రామీణాభివృద్ధి శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్, గళ్లా మాధవి కలిసి దేవల్ల వెంకట్‌కు పార్టీ కండువా కప్పి ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ బీసీలంటే భారత్ కల్చర్ అనే కొత్త నిర్వచనాన్ని ఇచ్చారు. 'శిలను శిల్పంగా మార్చగల కళలకు, కొండల్ని పిండి చేయగల కండరాలకు, కండలు కరిగించి పునాదులు నిర్మించే వడ్డెరలకు నా అభినందనలు' అంటూ వారి కష్టాన్ని కొనియాడారు. బీసీ కార్పొరేషన్ల పేరిట జగన్ కొందరు బీసీలకు పదవులు ఇచ్చారే తప్ప కూర్చోడానికి కుర్చీ కూడా ఇవ్వలేదని విమర్శించారు. 'మమ్మల్ని బాగు చేస్తామని చెప్పి ఆర్థికంగా, రాజకీయంగా వాడుకుని నమ్మించి మోసం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి' అని దేవల్ల వెంకట్ ఈ సందర్భంగా విమర్శించారు. కార్యక్రమంలో ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్, జీఎంసీ ఇన్‌చార్జి మేయర్ షేక్ సజీల, వేములకొండ శ్రీనివాస్, జనసేన నేత ఆళ్ళ హరి, మద్దిరాల మ్యాని తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కరించాలి

ముదిరాజ్ వర్గీయుల సమస్యలను పరిష్కరించి, సామాజిక న్యాయం చేయాలని ముదిరాజ్ రాష్ట్ర కన్వీనర్ పల్లెకొండ లక్ష్మణరావు, టీడీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్‌ను కోరారు. గుంటూరులోని మంత్రి కార్యాలయంలో ఆయనను కలిసి బీసీ నేతలు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల మంది ముదిరాజులు ఉన్నప్పటికీ సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో వెనుకబడిపోయి ఉన్నారని ఈ సందర్భంగా నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముదిరాజ్‌లకు న్యాయం చేస్తామని, ముదిరాజ్ భవనం నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో పలు జిల్లాల నేతలు కర్నే నారాయణ, గొడుగు శంకర్, వల్లిబోయిన రాజు, రమేశ్, జయరాంరెడ్డి పాల్గొన్నారు.

4 పోస్టులు... 590 దరఖాస్తులు

● ఎయిడెడ్ అక్రమాలకు విద్యాశాఖ చెక్

● చల్లగండ్ల ఎయిడెడ్ పాఠశాల పోస్టులకు నేడు పరీక్ష

గుంటూరు విద్య, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఆ పాఠశాలలో నాలుగు పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులు వక్రమార్గంలో భర్తీకి యాజమాన్యం చేసిన ప్రయత్నాలకు విద్యాశాఖ చెక్ పెట్టింది. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు ఆహ్వానించి కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామ్స్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. పల్నాడు జిల్లా నకరికల్లు మండలం చల్లగుండ్ల గ్రామంలోని రాజీవ్ గాంధీ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో పోస్టుల భర్తీకి విద్యాశాఖ ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ పోస్టులను తమకు అనుకూలమైన వారితో భర్తీకి ప్రయత్నాలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే విద్యాశాఖ అధికారులు ఈ పోస్టులు భర్తీ కోసం నూతన విధానానికి శ్రీకారం చుట్టారు. ఆన్లైన్లో దరఖాస్తు ఆహ్వానించి కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామ్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. పాఠశాలలో ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్, తెలుగు, హిందీ పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు దాదాపు 590కి పైగా దరఖాస్తులు వచ్చినట్లు విద్యాశాఖ రికార్డులు వెల్లడిస్తున్నాయి అంటే ఒక పోస్టుకు దాదాపు 120 మంది పోటీ పడుతున్నారు ఇందులో ప్రతిభావంతుల్ని, రిజర్వేషన్ ప్రాతిపదికన ఎంపిక చేయడానికి ఏర్పాట్లు చేశారు. మూడు విడతల్లో దాదాపు 590 మంది పరీక్షకు హాజరుకానున్నారు.

ఏపీ పంచాయతీరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా రమేష్

గుంటూరు(తూర్పు), మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆర్‌వీవీ రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా పరిషత్ సమావేశ భవనంలో ఆదివారం జరిగిన సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో పదవీకాలం ముగిసిన 13 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శుల ఎంపిక ఏప్రిల్ 30న జరుగుతుందని సమావేశం నిర్ణయించింది. బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంతోకాలంగా పంచాయతీరాజ్ శాఖలో పనిచేసిన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. 50శాతం కోటాకు అడ్మినిస్ట్రేటివ్ ఉద్యోగులకు, ఎంపీడీవోలుగా, రికార్డు ల్యాబ్ లైబ్రరీ అసిస్టెంట్లకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ కోశాధికారి పి.దస్తగిరి ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కూచిపూడి మోహన్‌రావు. కొండూరు శ్రీనివాసరావు జిల్లాల పూర్వపు ఉపాధ్యక్షుడు మురారి సత్తిబాబు, శ్రీధర్‌బాబు, జీఎస్ ప్రసాద్ పూర్ణచంద్రారెడ్డి, కే సాగర్‌రెడ్డి, పెంచలయ్య, వివిధ జిల్లాల కార్యదర్శి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజావసరాలు తీర్చేవిధంగా శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మించాలి

గుంటూరు(తూర్పు), మార్చి 23 (ఆంధ్రజ్యోతి): నగరంలో పునర్నిర్మించబోయే శంకర్‌విలాస్ బ్రిడ్జి భవిష్యత్తు ప్రజల అవసరాలు తీర్చే విధంగా ఉండాలని, బ్రిడ్జి కంటే ముందే ఆర్‌యూబీ నిర్మించాలని పౌరసంస్థలు స్పష్టం చేశాయి. ప్రస్తుత డిజైన్‌లో పలు మార్పులు చేయాలని కోరుతూ పౌరసంస్థల ఆధ్వర్యంలో ఆదివారం బ్రాడీపేటలోని బాలానంద కేంద్రంలో సమావేశం నిర్వహించారు. పౌరసంస్థల నాయకులు మాట్లాడుతూ ఈనెల 26న శంకర్‌విలాస్‌లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఫెడరేషన్ ఆఫ్ అపార్ట్ మెంట్స్ అండ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ ఎల్ఎస్ భారవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఏల్చూరి వెంకటేశ్వర్లు, బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు గద్దె తిరుపతిరావు, సీతారామయ్య, రేట్ పేయర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, ఫోరంఫర్ డెమొక్రటిక్ అసోసియేషన్ నాయకులు అవధానుల హరి, ప్రోగ్రెసివ్ ఫోరం నాయకులు మల్లికార్జునరావు, ఎస్‌హెచ్‌వో అధ్యక్షుడు డాక్టర్ టి.సేవాకుమార్, పౌరసంఘాల సమాఖ్య నాయకులు కె.నళినీకాంత్, నగర గృహ యజమానుల సంఘం మూర్తి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కైలాస్ నాద్, సదాశివరావు, గురుదత్, మట్టుపల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

ఎక్సైజ్ కానిస్టేబుల్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

గుంటూరు కార్పొరేషన్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఎక్సైజ్ కానిస్టేబుల్ మార్పు కోటయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా షైల శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్లుగా జీ.కొండలరావు, కే.రజని, జనరల్ సెక్రటరీగా ఎం.లక్ష్మణరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కే మురళీ నాగవర్మ, జాయింట్ సెక్రటరీలుగా ఆర్ కోటేశ్వరరావు, పాతపాటి రమేశ్, ప్రెస్ సెక్రటరీలుగా ఎం కోటేశ్వరరావు, పీ రాజు, ట్రెజరర్‌గా సీహెచ్ అనూష నియమితులయ్యారు.

జవాబుదారీ లేని ప్రభుత్వ కార్యాలయాలు

● ఈదర వీరయ్య

గుంటూరు, మార్చి 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగుల అలసత్వం సందర్శకులకు ఇబ్బందికరంగా తయారైందని రాష్ట్ర పెన్షన్‌దారుల చర్చావేదిక అధ్యక్షుడు ఈదర వీరయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పర్సనల్ రిజిష్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు కల్పించిన జవాబుదారీ తనం ఎక్కడా అమలు జరగట్లేదని విమర్శించారు. ఫలితంగా పలు రకాల ఫైళ్ళు గల్లంతైనా, జాప్యం జరిగినా ఎవరిది బాధ్యత అనేది నిగ్గు తేల్చడం ఉన్నతాధికారులకు సాధ్యమయ్యేలా కనిపించటం లేదన్నారు. వివరాల్లోకి వెళితే ఉద్యోగులు బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో కూడిన విధులు నిర్వహించేందుకు ప్రభుత్వం (డీవోఎం) జిల్లా కార్యాలయ నియమావళి అమలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి 'ఉద్యోగి పీఆర్ నిర్వహించాలని, సంబంధిత ఉద్యోగి వద్దకు వచ్చే వినతిపత్రాలు, ఫైళ్ల, దరఖాస్తులు, ఫిర్యాదులు లాంటి అన్ని అంశాలను పర్సనల్ రిజిష్టరులో నమోదు చేయాలన్నారు. ఇందులో సీరియల్ నెంబరు మొదలుకొని అధికారులకు ఎప్పుడు సమర్పించింది. అన్ని వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఇలా పీఆర్‌లో నమోదు చేయటం వల్ల జబాబుదారీతనం పెరుగుతుందన్నారు. ఇది లేకపోవటంతో కొన్ని శాఖలు పని అడిగితే కహాని చెబుతున్నారన్నారు. ఏజీ కార్యాలయం నుంచి ఉద్యోగుల పెన్షన్ వివరాలను అలాగే ఇతర కార్యాలయాల్లో కూడా వినతిపత్రాలు ఎప్పుడు వచ్చింది నమోదు చేస్తే తద్వారా ఫస్ట్ కం ఫస్ట్ పద్ధతిలో పెన్షనర్లకు, ప్రజలకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందన్నారు. పదేళ్ళుగా కార్యాలయాల్లో పీఆర్ నిర్వహించటం లేదని, వారం రోజుల్లో క్లియర్ చేయాల్సిన ఫైళ్ళు కూడా పీఆర్ నిర్వహణ లేక నెలల తరబడి పరిష్కరించటం లేదన్నారు. దీనివల్ల అవినీతి పెరిగి లంచం ఇచ్చిన వారి ఫైళ్ల మాత్రమే పరిష్కరిస్తూ ఇవ్వని వారి ఫైళ్ల గల్లంతు చేస్తున్నారని విమర్శించారు. ఉన్నతాధికారులు స్పందించి అన్ని శాఖల్లోనూ పీఆర్‌లు ఖచ్చితంగా నిర్వహించేలా ఆదేశాలిచ్చి త్వరగా ఫైళ్ల పరిష్కారమయ్యేలా చూడాలని కోరారు.

సామాజిక మాధ్యమాల్లో నిరాధార సందేశాలు పోస్టు చేస్తే చర్యలు

● సౌత్ డీఎస్పీ భానోదయ



డీఎస్పీ భానోదయ

గుంటూరు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): సామాజిక మాధ్యమాల్లో నిరాధార వార్తలు గానీ సందేశాలు ప్రచురిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సౌత్ డీఎస్పీ భానోదయ హెచ్చరించారు. ఆదివారం డీఎస్పీ తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ 'ప్రజా రిపోర్టర్' అనే వాట్సాప్ గ్రూప్‌లో 96401 28296 అనే ఫోన్ నంబర్ కలిగిన వ్యక్తి 'గుంటూరు పోలీసుల అదుపులో దళిత జర్నలిస్టు?.. మూడు రోజులైనా.. కోర్టులో ప్రవేశ పెట్టలేదంటూ..' వాట్సాప్ గ్రూపులో.. ఫొటో.. వార్త వైరల్?.. చేశారు. ఈ సందేశానికి సంబంధించి అతని వద్ద ఉన్న ఆధారాలను పోలీసు వారికి సమర్పించాల్సిందిగా చట్టపరంగా నోటీసులను జారీ చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. అదేవిధంగా ఉద్దేశపూర్వకంగా 'దళిత జర్నలిస్టు' అనే పదాన్ని ఉపయోగించి, ఆ వర్గాల వారిని రెచ్చగొట్టి తద్వారా శాంతి భద్రతలకు విఘాతం కలిగే విధంగా కూడా సదరు సందేశాన్ని చిత్రీకరించాడన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా సందేశాన్ని పెట్టినందుకు అతడిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు డీఎస్పీ తెలిపారు. నేరస్తులను కట్టడి చేయడమే పోలీస్ వారి లక్ష్యం అన్నారు. ఈ విషయాన్ని గుర్తుపెట్టుకొని ప్రతి ఒక్కరూ మెలగాలని ఆమె కోరారు.

అవినీతి, అరాచకాలపై చర్చకు రజిని సిద్ధమా? : కనపర్తి

గుంటూరు, మార్చి 23(ఆంధ్రజ్యోతి): సజ్జల రామకృష్ణారెడ్డి అండదండలతో అవినీతి, అరాచకాలకు పాల్పడ్డ మాజీ మంత్రి విడదల రజిని చర్చకు సిద్ధమేనా? అంటూ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ప్రశ్నించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విడదల రజినీ టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలుపై విమర్శలు చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆమె అవినీతిని అడ్డుకున్నందుకే ఎంపీ కృష్ణదేవరాయలుపై నిస్సిగ్గుగా దాడి చేయించిందని అన్నారు. అరెస్టు నుంచి తప్పించుకునేందుకే ఆమె మరిది గోపి ముందుగానే జర్మనీ పరారయ్యాడని అన్నారు. ఆమె పీఏలు దొడ్డా రామకృష్ణ, ఫణీంద్రను బ్రోకర్లుగా పెట్టి అందిన కాడికి అడ్డంగా దోచుకున్న మాట వాస్తవం కాదా అని కనపర్తి ప్రశ్నించారు.

భగత్‌సింగ్ జీవితం నేటి యువతకు ఆదర్శం



భగత్‌సింగ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైకే, సుధాకర్, నరసింహారావు తదితరులు

గుంటూరు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): భగత్‌సింగ్ జీవితం నేటి యువతకు ఆదర్శమని బహుజన ప్రజా సంఘాల నేతలు అన్నారు. దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం ఆధ్వర్యంలో బహుజన ప్రజాసంఘాలు స్థానిక గుంటూరు కొత్తపేటలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ డీ.సుధాకర్, సామాజిక న్యాయ కేంద్రం కన్వీనర్ వై కోటేశ్వరరావు, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక గుంటూరు జిల్లా కన్వీనర్ కోలా నవజ్యోతి, జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ నరసింహారావు, జీఆర్ భగత్‌సింగ్, వేల్పూరి నరసింహారావు, గంటా ప్రభుదాస్, జూపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను కొనసాగించాలి

గుంటూరు(తూర్పు), మార్చి 23(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను కొనసాగించడమే వారికిచ్చే ఘనమైన నివాళులని విద్యార్థి యువజన సంఘ నాయకులు అన్నారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కొత్తపేట భగత్ సింగ్ విగ్రహం వద్ద భగత్‌సింగ్, రాజుగురు, సుఖదేవుల వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్‌జీ, అకిటి అరుణ్‌కుమార్, వలీ, యశ్వంత్, ప్రణీత్, ఖాసీం వలి, డేవిడ్, జంగాల చైతన్య తదితరులు పాల్గొన్నారు

దేశ ఆర్థికాభివృద్ధిలో యూనియన్ బ్యాంకు ఉద్యోగుల పాత్ర గణనీయం

గుంటూరు(తూర్పు), మార్చి 23(ఆంధ్రజ్యోతి): యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా శతాబ్దం పైగా లక్షలాది మంది ఉద్యోగుల సహకారంతో దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని ఆ బ్యాంకు జోనల్ హెడ్ సయ్యద్ జవహర్ అన్నారు. ఆదివారం స్థానిక తాలూకా కార్యాలయం పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ యూనియన్ బ్యాంకు పెన్షనర్స్ అండ్ రిటైరీస్ అసోసియేషన్ ఆవిర్భావసభ, తొలి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సభకు అసోసియేషన్ అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. సమావేశంలో విశ్రాంత జనరల్ మేనేజర్, విశ్రాంత డిప్యూటీ జనరల్ మేనేజర్స్ డీ చిరంజీవి, ఈ పుల్లారావు, ఏవీఎస్ కృష్ణమోహన్, కేజే శ్రీనివాసరావు, ఎల్ఐసీ ఎంప్లాయిస్ యూనియన్ డివిజనల్ జాయింట్ సెక్రటరీ సురేష్ ప్రసంగించారు.

మోదీ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి : ముప్పాళ్ల

గుంటూరు(తూర్పు), మార్చి(ఆంధ్రజ్యోతి): నరేంద్రమోదీ నిరంకుశ, అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఆదివారం నుంచి ఏప్రిల్ 14 డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వరకు జరిగే ప్రచార ఆందోళనలను జిల్లాలో గుంటూరులో ఆయన ప్రారంభించి మాట్లాడారు. హిందు మతంపై ఉన్న ప్రజల అభిమానాన్ని నరేంద్ర మోదీ, ఆర్ఎస్ఎస్ పావుగా వాడుకుంటుందని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పుష్పాల సత్యనారాయణ, మేడా హనుమంతరావు, ఆకిటి అరుణ్‌కుమార్, నాసర్‌జీ, రావుల అంజిబాబు కోటా మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

కార్మికవర్గ రాజ్య స్థాపనతోనే అసమానతలు లేని సమాజం

గుంటూరు(తూర్పు), మార్చి 23(ఆంధ్రజ్యోతి): కార్మికవర్గ రాజ్యస్థాపనతోనే అసమానతలు లేని సమాజం ఏర్పడుతుందని విప్లవ రచయితల సంఘం నాయకుడు సీఎస్ఆర్ ప్రసాదు అన్నారు. ఆదివారం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో లెనిన్ రచించిన 'రాజ్యం-విప్లవం' పుస్తకంపై విశ్లేషణ జరిగింది. సీపీఎం నాయకుడు జీ వెంకటరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వై నేతాజీ, నాయకులు కే నళినీ కాంత్, పాశం రామారావు, బి.ముత్యాలరావు, కే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

● ఎస్‌టీయూ సత్కార సభలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

గుంటూరు (విద్య), మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై పూర్తిగా అవగాహన ఉందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం ఎస్‌టీయూ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ కన్వెన్షన్‌లో జరిగిన సత్కార సభలో ఆయన మాట్లాడారు. 12వ పీఆర్‌సీ కమిషన్‌ను ఏర్పాటు చేయించడం, సకాలంలో డీఏలు ఇప్పించడంలోనూ తనవంతు కృషి చేస్తానని, ఎల్లవేళలా ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.సాయి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రఘునాథరెడ్డి, ఏఐఎస్టీఎఫ్ జాతీయ కార్యదర్శి సీహెచ్ జోసెఫ్ సుధీర్‌బాబు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రసంగించారు.

నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం

ఎన్జీవో కళ్యాణమండపంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సత్కార సభలో మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు పాల్గొన్నారు. ఆలపాటిని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే.శ్రీనివాసరావు, బీ.హైమారావు, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు ఘనంగా సత్కరించారు.



మెడెక్స్ ఆస్పత్రిని ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ఆధునిక వైద్య పరిజ్ఞానంతో కంటి సమస్యల పరిష్కారం

● మెడెక్స్ హాస్పిటల్స్‌ను ప్రారంభించిన పెమ్మసాని

గుంటూరు మెడికల్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కంటి సమస్యలను ముందుగానే గుర్తించడం ద్వారా భవిష్యత్‌లో ఎదురయ్యే సమస్యల నుంచి బయటపడవచ్చని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం చంద్రమౌళినగర్‌లోని బాష్యం విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడెక్స్ హాస్పిటల్స్‌లో అధునాతన కంటి సంరక్షణ వైద్యసేవలను ఆయన ప్రారంభించారు. కేంద్ర మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ విద్యారంగంలో పేరెన్నికగన్న బాష్యం విద్యాసంస్థల చైర్మన్ బాష్యం రామకృష్ణ మెడెక్స్ హాస్పిటల్స్ ద్వారా గుంటూరు, పరిసర ప్రాంత ప్రజలకు అధునాతన కంటి, చర్మ, దంత, సైకాలజీ వైద్యసేవలను ప్రారంభించడం హర్షణీయమన్నారు. ప్రముఖ గుండె మార్పిడి శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ గోపాలకృష్ణగోఖలే మెడెక్స్ హాస్పిటల్స్‌ను సందర్శించగా, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అందుబాటులో ఉన్న వైద్య సేవల గురించి సిబ్బంది ఆయనకు వివరించారు. చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ అడ్వాన్స్ ఐ కేర్ యూనిట్ ప్రారంభోత్సవం సందర్భంగా మార్చి 23వ తేదీ నుండి ఏప్రిల్ 23వ తేదీ వరకు మెడెక్స్ హాస్పిటల్స్‌లో ఉచిత కంటి వైద్య పరీక్షలు అందుబాటులో ఉంటాయని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బాష్యం విద్యా సంస్థల వైస్ చైర్మన్ బాష్యం హనుమంతరావు, మెడెక్స్ హాస్పిటల్స్ ఐ కేర్ యూనిట్ చీఫ్ ఆప్తమాలజిస్ట్ డాక్టర్ యర్రారపు మాధవీలత, సిబ్బంది పాల్గొన్నారు.

క్షయ వ్యాధితో అప్రమత్తంగా ఉండాలి

● పల్మనాలజిస్ట్ డాక్టర్ అనూష మోదేపల్లి



డాక్టర్ అనూష మోదేపల్లి

గుంటూరు మెడికల్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): క్షయ దీర్ఘకాలిక వ్యాధి అని, ఇది ప్రపంచవ్యాప్తంగా మరణాల్లో 13వ స్థానంలో ఉందని కిమ్స్ శిఖర హాస్పిటల్స్‌కు చెందిన పల్మనాలజిస్ట్ డాక్టర్ అనూష మోదేపల్లి తెలిపారు. సోమవారం ప్రపంచ క్షయ దినోత్సవం. ఈ సందర్భంగా క్షయ వ్యాధి నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దాని నిర్మూలన గురించి ఆమె వివరించారు. 'మనం క్షయని నిర్మూలించగలం' అనే నినాదంతో ఈ ఏడాది టీబీ డేను జరుపుకుంటున్నట్లు తెలిపారు. క్షయ మైకోబ్యాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అను క్రిమి ద్వారా సంక్రమిస్తుందన్నారు. అనుమానితులు తగిన వైద్య పరీక్షలు చేయించుకొని వ్యాధి ఉంటే తగిన మందులు పరిమితి మోతాదుల్లో, పూర్తి కోర్సు వాడటం వల్ల పూర్తిగా నయం చేయవచ్చన్నారు. పరిశుభ్రంగా ఉండడం, దగ్గు లేదా తుమ్ము వచ్చినప్పుడు మూతి, ముక్కును సరిగ్గా కప్పుకోవడం, పౌష్టిక ఆహారం తీసుకోవడం, రోజు వ్యాయామం చేయడం, సరైన నిద్ర శైలిని పాటించడం, వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చని డాక్టర్ అనూష తెలిపారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి డాక్టరేట్



ఆచార్య శేఖర్‌ను అభినందిస్తున్న వీసీ నాగభూషణ్

గుంటూరు (విద్య), మార్చి 23 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ లోని ఈసీఈ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్ మానేపల్లి అనే అధ్యాపకుడికి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ నాగభూషణ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఆయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ డిపార్టుమెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ నేలటూరి సుమన్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. డాక్టరేట్ పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్ మానేపల్లిని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

కఠిన ఉపవాస దీక్షలు ఆచరించడం అభినందనీయం

గుంటూరు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): కఠిన ఉపవాస దీక్షలు ఆచరించడం అభినందనీయమని 42వ డివిజన్ కార్పొరేటర్ వేములపల్లి శ్రీరామ్‌ప్రసాద్ అన్నారు. ఈ మేరకు రంజాన్ ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లింలకు ఆదివారం 39వ డివిజన్ టీడీపీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ రఫీ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని నాయీ బ్రాహ్మణ కాలనీలో ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. కార్పొరేటర్ శ్రీరామ్ ప్రసాద్ ఆహార పదార్థాలు వడ్డించారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు వీరయ్య, టీడీపీ కార్యకర్తలు, ముస్లింలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

గుంటూరు మార్చి 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక వెస్ట్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మెడికల్ క్లబ్ వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే ప్రాంతానికి చెందిన బాలస్వామి (55) తీవ్రంగా గాయపడ్డాడు. బాలస్వామి రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో బాలస్వామికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన యువకుడు ద్విచక్రవాహనాన్ని అక్కడే వదిలి పారిపోయాడు. బాలస్వామిని హుటాహుటిన జీజీహెచ్‌కు తరలించారు. వెస్ట్ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దిక్సూచి
DIKSUCHI



ఉమ్మడి ప్రిపరేషన్ బెస్ట్

ఇంటర్ పరీక్షలు పూర్తయ్యాయి. పోటీ పరీక్షలు మళ్లీ మొదలయ్యాయి. ఎంపీసీ విద్యార్థులు ఏప్రిల్ మొదటి వారంలో జేఈఈ మెయిన్ రెండో సెషన్‌కి హాజరు కావాల్సి ఉంది. తరవాత మేలో ఎంసెట్ పరీక్ష రాయాలి. జేఈఈకి దాదాపుగా 13.5 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా జనవరి సెషన్‌కి దాదాపుగా 11 లక్షల మంది హాజరయ్యారు. వీటి ఫలితాలు కూడా వెల్లడయ్యాయి. అదే సమయంలో రెండో సెషన్ రిజిస్ట్రేషన్ కూడా పూర్తయింది.

ఇంటర్ పరీక్షల తరవాత జేఈఈ రాసే విద్యార్థులకు సరిగ్గా రెండువారాల సమయం కూడా లేదు. అలాగే ఎంసెట్ పరీక్ష తెలంగాణలో మే 2 నుంచి 5 తేదీ వరకు జరగనుంది. ఆంధ్రప్రదేశ్‌లో అయితే మే 21 నుంచి 27 వరకు నిర్వహిస్తున్నారు. జేఈఈ, ఎంసెట్ రెండు ఎంట్రెన్స్‌లను దృష్టిలో పెట్టుకుని ఎలా సన్నద్ధం కావాలో చూద్దాం. సమయం తక్కువగా ఉంది కాబట్టి జేఈఈ విద్యార్థులు వెయిటేజీకి అనుగుణంగా చాప్టర్ల వారీగా రివిజన్‌ను ప్లాన్ చేయాలి.

- ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల నుంచి ముఖ్యమైన డెఫినేషన్స్, ఫార్ములాలు అండర్‌లైన్ చేసుకోవాలి. పైన పేర్కొన్న చాప్టర్ల ఆధారంగా ఈ కాన్సెప్టులను రోజూ పునశ్చరణ చేయాలి.
- రోజుకు రెండు చాప్టర్ల చొప్పున మాక్‌టెస్టులు రాయాలి. ఇవి గత జేఈఈ టెస్టుల నుంచి అయితే ఇంకా మంచిది. ప్రతీ పరీక్షలో మెరుగుదల ఉండాలంటే నెగెటివ్ మార్కులు తగ్గుతూ ఉండాలి. గెస్ వర్క్‌ను పూర్తిగా మానేయాలి.
- పరీక్షలో ప్రతీ సబ్జెక్టుకు గంట మాత్రమే సమయం కేటాయించాలి. మేథ్స్‌లో ప్రశ్నలు చాలా లెంథీగా ఉంటున్నాయి. అక్కడే సమయ పాలన చాలా అవసరం.

మేథ్స్:	
కాలిక్యులస్	35 శాతం,
ఆల్జీబ్రా	25 శాతం,
కోఆర్డినేట్ జామెట్రీ	20 శాతం,
వెక్టార్స్ 3డి	15 శాతం
ప్రాబబిలిటీ	5శాతం
ఫిజిక్స్:	
మెకానిక్స్	30 శాతం
ఎలక్ట్రోడైనమిక్స్	25 శాతం
ఆప్టిక్స్ అండ్ మోడ్రన్ ఫిజిక్స్	20 శాతం
థర్మోడైనమిక్స్	15 శాతం
వేవ్స్ అండ్ ఆస్లేషన్స్	10 శాతం
కెమిస్ట్రీ:	
ఫిజికల్ కెమిస్ట్రీ	35 శాతం
ఇన్ఆర్గానిక్ కెమిస్ట్రీ	30 శాతం
ఆర్గానిక్ కెమిస్ట్రీ(బయోమాలిక్యుల్స్)	35 శాతం

- టైమ్ మేనేజ్‌మెంట్ కోసం ప్రతీ ప్రశ్నకు నిర్దిష్టంగా రెండు నుంచి మూడు నిమిషాలు మాత్రమే కేటాయించుకోవాలి. కాలిక్యులేషన్స్‌లో ఎక్కువ సమయం వృథా చేయకూడదు.
- మీకు కాన్ఫిడెన్స్ ఉన్న చాప్టర్లపై ఎక్కువ శ్రద్ధ పెట్టండి. ప్రస్తుతం ఉన్న సమయం దృష్ట్యా మీరు వీక్‌గా ఉన్న చాప్టర్లను వాటి వెయిటేజీ ఆధారంగా వదిలిపెట్టడమే మంచిది.

చాప్టర్ల వారీగా ఎంసెట్ ప్రణాళిక

తెలంగాణలో ఎంసెట్‌కు ఇప్పుడు సరిగ్గా 40 రోజుల సమయం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపుగా రెండు నెలల సమయం ఉంది. కేవలం ఎంసెట్ మాత్రమే రాయాలనుకునే విద్యార్థులు అందుకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. మొదటి రోజు నుంచి వెయిటేజీ ఆధారంగా చదవడం చేయాలి. జేఈఈ తరవాత ఎంసెట్ రాయాలనుకునే విద్యార్థులకు టీఎస్‌లో కేవలం 30 రోజులు, ఏపీలో 50 రోజుల సమయం మాత్రమే ఉంటుంది. వీరు రాపిడ్ షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలి.

- జేఈఈ మెయిన్‌తో పోలిస్తే ఎంసెట్‌లో 25 నుంచి 30 శాతం ఎక్కువ సిలబస్ ఉంటుంది. ఈ చాప్టర్లను పూర్తిగా పునఃశ్చరణ చేయాల్సిందే.
- జేఈఈ మెయిన్, ఎంసెట్ పరీక్ష ఏదైనా కాన్సెప్టులను ఎన్‌సీఈఆర్‌టీ చాప్టర్ల నుంచే రివైజ్ చేయాలి.
- వెయిటేజీ ఆధారంగా ముఖ్యమైన చాప్టర్లను చదవండి.
- జేఈఈతో పోలిస్తే ఎంసెట్‌లో ఒక్కో ప్రశ్నకు కేటాయించిన సమయం తక్కువ. ఒక నిమిషంలో ఒక ప్రశ్నను పూరించాల్సి ఉంటుంది. కాబట్టి కాలిక్యులేషన్స్‌తో సమయం వృథా చేయవద్దు.
- ఎంసెట్‌లో నెగెటివ్ మార్కులు లేనందున, ఆప్షన్‌కు అనుగుణంగా గెస్ వర్క్ చేయవచ్చు.
- గత మూడు సంవత్సరాల నుంచి వచ్చిన ప్రశ్నపత్రాలను తప్పనిసరిగా రివైజ్ చేయండి. ఎంసెట్‌లో రిపీటెడ్‌గా ప్రశ్నలు వచ్చే అవకాశం ఎక్కువ.
- ప్రతీ రోజు మాక్‌టెస్ట్ రాయండి. జేఈఈతో పోలిస్తే ప్రశ్నలు ఎంసెట్‌లో సులువుగా ఉంటాయి. ఎక్కువ ప్రాక్టీసు చేస్తే నిర్ణీత సమయంలోనే నిర్దుష్ట సమయంలో పేపర్‌ను పూర్తి చేయవచ్చు.
- ఒక వేళ నిమిషంలో ఆ ప్రశ్న పూర్తి కావడం లేదు అనుకుంటే ఈ ప్రశ్నను వదిలేయండి. చివర్లో సమయం మిగిలితే వీటికి ఉపయోగించవచ్చు.
- అన్నింటికన్నా ముఖ్యం ఈ కొద్దికాలం సోషల్ మీడియాతో పాటు చదువు నుంచి దృష్టి మళ్లించే ఇతర విషయాలకు దూరంగా ఉండడం అవసరం.
- చదువుతోపాటు ఆరోగ్యంపై కూడా దృష్టిపెట్టాలి. పోషక ఆహారం, వ్యాయామం, నిద్ర అవసరం. అప్పుడే మెదడు చురుకుగా పనిచేస్తుంది.

డా.పవన్ కుమార్ కాసు
సంజీవనీ ఐఐటీ అకాడమి

పాలిసెట్ 2025



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాలకు ఉద్దేశించి పాలిసెట్ 2025 నోటిఫికేషన్లు వెలువడ్డాయి.

తెలంగాణ సెట్

తెలంగాణలోని పాలిటెక్నిక్ సీట్ల భర్తీకి మే 13న నిర్వహించే ఎంట్రెన్స్‌కు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయింది. ఇంజనీరింగ్, ఇతర వృత్తి విద్యా కోర్సుల తరహాలోనే రాష్ట్రంలోని పాలిటెక్నిక్ సీట్లన్నీ స్థానిక విద్యార్థులకు కేటాయించనున్నారు. మొత్తం సీట్లన్నీ కన్వీనర్ సీట్లు మాత్రమే. 85 శాతం సీట్లు స్థానికులకు, 15 శాతం స్థానికేతరులకు కేటాయించారు. అంటే నాలుగో తరగతి నుంచి పదో తరగతి వరకు ఉన్న ఏడేళ్లలో నాలుగేళ్లు తెలంగాణలో చదివితే స్థానికులుగా పరిగణిస్తారు. స్థానికేతర కోటా అంటే పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్రంలో నివసించిన వారి పిల్లలు, తెలంగాణలో పనిచేస్తున్న ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగుల పిల్లలకు కేటాయిస్తారు.

ఫీజు : ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు దరఖాస్తు ఫీజు రూ.250/-, ఇతరులకు రూ.500/-
చివరి తేదీ: 2025 ఏప్రిల్ 19
(రూ.100/- ఆలస్య రుసుముతో ఏప్రిల్ 21, రూ.300/- ఆలస్య రుసుముతో ఏప్రిల్ 23 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.
ప్రవేశ పరీక్ష: 2025 మే 13
ఫలితాలు : 2025 జూన్
వెబ్‌సైట్ : https://polycet.sbtet.telangana.gov.in/

ఏపీ సెట్

ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ కళాశాలల్లో అడ్మిషన్ల కోసం ఏపీ పాలిసెట్ 2025 నోటిఫికేషన్ వెలువడింది. పదో తరగతి అర్హత ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. పరీక్ష మాత్రం ఆఫ్‌లైన్ మోడ్‌లో జరుగుతుంది. ఇది పూర్తిగా ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. ప్రశ్న పత్రం మొత్తం 120 మార్కులకు ఉంటుంది. రెండు గంటల్లో దీనికి సమాధానాలు గుర్తించాలి. లెక్కల్లో 50 ప్రశ్నలు, ఫిజిక్స్‌లో 40 ప్రశ్నలు, కెమిస్ట్రీలో 30 ప్రశ్నలు ఉంటాయి.

ఫీజు: ఓసీ, బీసీ విద్యార్థులకు రూ.400/-
ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు రూ.100/-
చివరి తేదీ: 2025 ఏప్రిల్ 15
ప్రవేశ పరీక్ష : 2025 ఏప్రిల్ 30
ఫలితాలు : 2025 మే 10(ఉజ్జాయింపు తేదీ)
వయస్సు : ఎలాంటి వయోపరిమితి లేదు.
వెబ్‌సైట్ : https://polycetap.nic.in/

SCHOLARSHIP ALERT

Alstom India Scholarship : Phase-III

Description: Alstom India is offering this scholarship with an aim to provide financial support to students across India to help them pursue their higher education and prevent them from dropping out.

Eligibility: Students studying in any year of ITI/Diploma, general graduation, or professional graduation in STEM courses for FY 2024-25 can apply. Applicants must have secured at least 60% marks in their previous academic year/semester. The annual family income of the applicants must be less than or equal to INR 6,00,000 from all sources. The scholarship is open to students studying in locations such as Coimbatore (Tamil Nadu), Madhepura (Bihar), Sri City (Andhra Pradesh), or Vadodara (Gujarat) at specified colleges.

Prizes & Rewards: Up to INR 75,000 (one-time)
Last Date to Apply: 04-05-2025
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/AISDG8

South Asia Postgraduate Excellence Award



Description: South Asia Postgraduate Excellence Award, 2025 is offered by the University of Nottingham. It aims to assist high-achieving international students from South Asia by covering a portion of their full-time Master's tuition fees at the university.

Eligibility: Open to residents of specific South Asian countries including India. Applicants must be classed as an overseas student for fee purposes. They must hold an offer to pursue full-time Masterâ ™s program for the academic session 2025-26.

Prizes & Rewards: Up to Â£8,000 (approx. â,¹8,51,016) towards tuition fees.
Last Date to Apply : 14-05-2025
Application mode : Online applications only
Short Url: www.b4s.in/aj/SAPE1

SBIF Asha Scholarship Program

Description: The SBIF Asha Scholarship Program for Overseas Education Students, one of India's largest scholarship programs, is an initiative of the SBI Foundation under its education vertical - Integrated Learning Mission (ILM). This scholarship aims to provide financial assistance to meritorious students from low-income families across India, ensuring the continuity of their education.


Eligibility: Open to Indian students belonging to SC and ST categories pursuing a masterâ ™s or postgraduate course (any year) at a premier university or college outside India. They should have secured at least 75% marks or above in their previous academic year, with a gross annual family income of up to INR 6,00,000.

Prizes & Rewards: Up to INR 20,00,000 or 50% of course-related expenses (whichever is less)
Last Date to Apply: 31-03-2025
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/SBIFS12

buddy4study.com

చిత్రజ్యోతి
★ SINCE 1965 ★

శ్రీలంకలో పాట చిత్రీకరణ



విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పాన్ ఇండియా చిత్రం 'కింగ్‌డమ్'. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలు. ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో మే 30న విడుదల కానుంది. ఈ సినిమాలోని ఓ పాట చిత్రీకరణ కోసం విజయ్ దేవరకొండ శ్రీలంక వెళ్లారు. ఈ షెడ్యూల్ వారం రోజుల పాటు కొనసాగుతుంది. కాగా, విజయ్ దేవరకొండ ఎయిర్‌పోర్ట్ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

జపాన్‌లో దేవర

జూనియర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన పాన్ ఇండియా చిత్రం 'దేవర' ఘన విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. జపాన్‌లో ఈనెల 28న విడుదల చేస్తున్నారు. ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు అక్కడి ప్రేక్షకులతో కలసి 'దేవర' చూసేందుకు ఎన్టీఆర్ జపాన్ వెళ్లారు. భార్య ప్రణతితో కలసి



ఎయిర్‌పోర్టులో కనిపించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ చిత్రంలో, బాలీవుడ్ సినిమా 'వార్-2'లో నటిస్తున్నారు. 'వార్-2' ఆగస్టు 14న థియేటర్లలో విడుదలవుతోంది.



ఈ సినిమాలో నటించడం
గౌరవంగా భావిస్తున్నా

- ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్

నితిన్, శ్రీలీల జంటగా వెంకీ కుడుముల దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'రాబిన్‌హుడ్'. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై వై.రవిశంకర్, నవీన్ ఎర్నేని నిర్మించారు. ఈనెల 28న థియేటర్లలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్, ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ మాట్లాడుతూ 'ఈ సినిమాలో నటించడం ఒక గౌరవంగా భావిస్తున్నా. నన్ను మీ కుటుంబ సభ్యుడిగా చూస్తున్నందుకు ఆనందంగా ఉంది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది' అని అన్నారు. హీరో నితిన్ మాట్లాడుతూ 'ఈ సినిమాపై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాను. శ్రీలీలతో నాకు ఇది రెండో చిత్రం. మా ఇద్దరికీ హిట్ పెయిర్ అనే పేరు వస్తుంది' అని అన్నారు. హీరోయిన్ శ్రీలీల మాట్లాడుతూ 'నేను అనుకోకుండా చేసిన ఈ సినిమా అనుకున్న దానికంటే చాలా అద్భుతంగా వచ్చింది' అని చెప్పారు. చిత్ర దర్శకుడు వెంకీ కుడుముల మాట్లాడుతూ 'డేవిడ్ వార్నర్ క్యారెక్టర్‌లో చాలా సర్‌ప్రైజ్ ఉంటుంది. మార్చి 28న మీ అందరినీ తప్పకుండా ఎంటర్‌టైన్ చేస్తాం' అని అన్నారు. నిర్మాత వై.రవి శంకర్ మాట్లాడుతూ 'ఈ సినిమాలో నవ్వులతోపాటు మంచి కథ కూడా ఉంటుంది. కమర్షియల్ ఎలిమెంట్స్ అన్నీ ఉన్నాయి. సినిమా సూపర్ డూపర్ హిట్ పక్కా' అని చెప్పారు. మరో నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ 'ఇది పూర్తిగా కుటుంబ వినోదాత్మక చిత్రం. కుటుంబ సమేతంగా చూసి ఎంజాయ్ చేయవచ్చు' అని అన్నారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 'మైత్రీ మూవీస్ నా సొంత సంస్థలాంటిది. దర్శకుడు సినిమాను అద్భుతంగా తెరకెక్కించాడు. నితిన్‌కు నెక్స్ట్ లెవెల్ విజయం ఇచ్చే చిత్రమిది. చాలా ప్రేమతో తీసిన ఈ చిత్రాన్ని ఆదరించండి' అని కోరారు. కేతిక శర్మ మాట్లాడుతూ 'అదిదా సర్‌ప్రైజు పాట నిజంగా అదిరిపోతుంది' అని అన్నారు.



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) 8వ తెలుగు సంబరాలు ఈవెంట్‌కు సిద్ధమవుతోంది. జూలై 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ఈ ఉత్సవాలు అమెరికాలోని టంపాలో జరగనున్నాయి. తాజాగా హైదరాబాద్‌లో నాట్స్ 8వ తెలుగు సంబరాలు కర్టెన్ రైజర్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు సంబరాలు కాన్ఫరెన్స్ కన్వీనర్, మాజీ ఛైర్మన్ శ్రీనివాస్ గుత్తికొండ, నాట్స్ ఛైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, నటీమణులు జయసుధ, ఆమని, దర్శకులు హరీశ్ శంకర్, మెహర్ రమేష్, సంగీత దర్శకుడు తమన్, గీత రచయితలు రామజోగయ్య శాస్త్రి, చంద్రబోస్, కళ్యాణ్ చక్రవర్తి తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

కీలక పాత్రలో శ్రీకాంత్



సాయి దుర్గా తేజ్, ఐశ్వర్య లక్ష్మీ జంటగా రోహిత్ కేపీ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'సంబరాల యేటిగట్టు'. కె.నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 25న తెలుగుతోపాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఈ సినిమాలో శ్రీకాంత్ కీలక పాత్రను పోషిస్తున్నారు. శ్రీకాంత్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆయన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని విడుదల చేశారు. చిందరవందర జుట్టు, బాగా పెరిగిన గెడ్డంతో నల్లని కోటు ధరించిన శ్రీకాంత్ లుక్ అదిరిపోయింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

సాయికుమార్‌కు అవార్డు



నటుడు సాయికుమార్ కుమరం భీం జాతీయ అవార్డును అందుకున్నారు. ఆదివారం ఆసిఫాబాద్‌లో భారత్ కల్చర్ అకాడమీ, ఆదివాసీ సాంస్కృతిక పరిషత్, ఓం సాయితేజ ఆర్ట్స్ ఆయనకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశాయి. జ్ఞాపికతో పాటు 50వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో భారత్ కల్చర్ అకాడమీ ఛైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి పార్థసారధి, మాజీ మంత్రి, నటుడు బాబు మోహన్, ఆదిలాబాద్ ఎంపీ నగేష్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ (ఆంధ్రజ్యోతి)

సందేశాత్మక చిత్రం



అజయ్, ఇంద్రజ, సుమన్, జయసుధ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'సీఎమ్ పెళ్లాం'. గడ్డం రమణ దర్శకత్వంలో బొల్లా రామకృష్ణ నిర్మిస్తున్నారు. తాజాగా, ఈ సినిమా నుంచి ప్రమోషనల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లా రామకృష్ణ మాట్లాడుతూ "రాజకీయ నేపథ్యంతో కూడిన సందేశాత్మక చిత్రమిది" అని అన్నారు. "ప్రతీ ఒక్కరినీ ఆలోచింపజేసే చిత్రమిది" అని దర్శకుడు రమణ గెడ్డం చెప్పారు. "ఈ పాట చూశాక చాలా భావోద్వేగానికి లోనయ్యాను. ఈ సినిమాతో అందరికీ మంచి పేరు వస్తుంది" అని నటుడు అజయ్ అన్నారు.

నేడు రాజధాని ప్రాంతవాసులతో సమావేశం

తుళ్లూరు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి ప్రాంతవాసులతో ఏపీ సీఆర్డీఏ అధికారులు తుళ్లూరు హెచ్ఎస్ఆర్ కల్యాణ మండపంలో సమావేశం సోమవారం ఉదయం 9.30 గంటలకు నిర్వహిస్తున్నట్టు అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాజధాని గ్రామస్థులతో అమరావతి నిర్మాణంలో వారి సహకారం, భాగస్వామ్యం గురించి చర్చలు జరుగుతాయన్నారు. రాజధాని అమరావతి ప్రాంత సమగ్ర అభివృద్ధిలో స్థానికుల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

విమానాశ్రయానికి భూములిచ్చిన రైతులకు ప్లాట్ల కేటాయింపు నేడు

తుళ్లూరు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): కృష్ణా జిల్లా గన్నవరం విమానాశ్రయం అభివృద్ధికి గత టీడీపీ ప్రభుత్వంలో భూములిచ్చిన రైతులకు సోమవారం విజయవాడ లెనిన్ సెంటర్ ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో ఈ-లాటరీ జరుగుతుందని సీఆర్డీఏ కమిషనర్ కార్యాలయ వర్గాలు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నాయి. 59 మంది రైతులకు 236 రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్లను ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టమ్ ద్వారా ఉదయం పది గంటల నుంచి కేటాయింపులు జరుగుతాయని తెలిపారు.

స్వచ్ఛ మంగళగిరిపై హైపర్ ఆది ప్రచారం

మంగళగిరిసిటీ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మంత్రి నారా లోకేశ్ సొంత నియోజకవర్గం మంగళగిరిలో చేపడుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులపై జబర్దస్త్ ఆర్టిస్టు, సినీ హాస్య నటుడు హైపర్ ఆది సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేశారు. స్వచ్ఛ మంగళగిరికి ప్రజలంతా సహకరించాలని ఆదివారం ఓ వీడియో బైట్ విడుదల చేశారు. టీడీపీ ఎప్పటికీ గెలవదనుకున్న మంగళగిరి నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలుపొందిన మంత్రి నారా లోకేశ్ నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల ఆరోగ్య భద్రతకు తీసుకుంటున్న చర్యలను అభినందించారు. స్వచ్ఛ మంగళగిరి పేరిట నెల రోజులపాటు ప్రతి సచివాలయం పరిధిలోనూ ప్రత్యేక పారిశుధ్య పనులను నిర్వహిస్తున్నారని చెప్పారు. చేయి చేయి కలుపుదాం.. మంగళగిరి - తాడేపల్లి నగరాన్ని చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దుదామని ఆ వీడియోలో పేర్కొన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

కాకుమాను, మార్చి 23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన కాకుమాను శివారులో ఉన్న పేదలైన ఎస్టీ కుటుంబాలకు బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ ఖుద్దూస్ ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. రంజాన్ సమీపిస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల నడుమ పండుగను జరుపుకోవాలని ఖుద్దూస్ ఆకాంక్షించారు. అర్హులైన ఎస్టీలకు నేటికి కనీస అవసరాలైన ఆహారం, దుస్తులు, గృహాలు లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. పేదలను ఆదుకునేందుకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు యడ్లపాటి శ్రీధర్, సజ్జనరావు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ కానిస్టేబుల్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

గుంటూరు కార్పొరేషన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కానిస్టేబుల్ అండ్ హెడ్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 15 మంది సభ్యులతో కూడిన నూతన కార్యకవర్గం ఎన్నికైంది. అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఎక్సైజ్ కానిస్టేబుల్ మార్పు కోటయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా మైల శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్లుగా జీ కొండలరావు, కే రజని, జనరల్ సెక్రటరీగా ఎం లక్ష్మణరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కే మురళీ నాగవర్మ, జాయింట్ సెక్రటరీలుగా ఆర్ కోటేశ్వరరావు, పాతపాటి రమేశ్, ప్రెస్ సెక్రటరీలుగా ఎం కోటేశ్వరరావు, పీ రాజు, ట్రెజరర్‌గా సీహెచ్ అనూష, ఈసీ సభ్యులుగా సీహెచ్ ఆంజనేయులు, ఎన్ రవి శంకర్, కోటి శ్రీనివాసరావు, జే విమల నియమితులయ్యారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి డాక్టరేట్

గుంటూరు (విద్య), మార్చి 23 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్ మానేపల్లి అనే అధ్యాపకుడికి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో తమ యూనివర్సిటీ డాక్టరేట్ అందించిందని వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ నాగభూషణ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఆయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ డిపార్టుమెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ నేలటూరి సుమన్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. డాక్టరేట్ పొందిన శేఖర్ మానేపల్లిని వర్సిటీ వీసీ కల్నల్, ప్రొఫెసర్ నాగభూషణ్, డీన్లు అభినందించారు.

పేకాట శిబిరంపై దాడి

● రూ.30800లు స్వాధీనం

తాడేపల్లి టౌన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పట్టణంలోని అంజిరెడ్డి కాలనీలో పేకాట శిబిరంపై తాడేపల్లి పోలీసులు అకస్మాత్తుగా ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పది మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.30800లు నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ ఖాజావలి తెలిపారు.

భర్త అదృశ్యంపై భార్య ఫిర్యాదు

తుళ్లూరు, మార్చి 23(ఆంధ్రజ్యోతి): భర్త అదృశ్యంపై భార్య ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అనంతవరం గ్రామానికి చెందిన మేకల బుల్లిబాబు కనిపించటం లేదని భార్య రాణి ఆదివారం ఫిర్యాదు చేసింది. అయితే దాదాపు 14 సంవత్సరాల నుంచి భర్త కనిపించకుండా పోయినట్టు పోలీసులకు ఆమె తెలిపింది. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు తుళ్లూరు ఎస్ఐ కలగయ్య తెలిపారు.

పంట పొలాలకు తాగునీరు తరలింపు

● మంచినీటి చెరువు నీరు ఇంజన్ల ద్వారా సరఫరా
● మరో చెరువులో అనధికారికంగా చేపల వేట
● నీటి ఎద్దడి ఉందని తెలిసినా పటించుకోని అధికారులు



ఇంజన్ల ద్వారా పొలాలకు తరలిస్తున్న చెరువు నీరు

ప్రత్తిపాడు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మేజర్ గ్రామ పంచాయతీ, నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన ప్రత్తిపాడు రక్షిత మంచినీటి చెరువులోని నీటిని పొలాలకు యథేచ్ఛగా వాడుకుంటున్నారు. కొన్ని రోజులుగా చెరువులో మూడు ఇంజన్లు పెట్టి నీటిని కాలువల ద్వారా బయటకు పంపిస్తుండగా.. మరో పక్క చెరువులో చేపలు పట్టి నీటిని కలుషితం చేస్తున్నారు. రక్షిత మంచినీటి చెరువుల్లో నీరు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర అవసరాలకు ఉపయోగించడానికి వీల్లేదు. ఇప్పటికే గ్రామంలో ప్రజలు పెరిగిపోవడంతో నీటిని పొదుపు చేసే దిశగా ఎన్నో సంవత్సరాలుగా మూడు రోజులకు ఒకసారి నీటిని విడుదల చేస్తున్నారు. గతంలో వచ్చిన నీటి ఎద్దడి కారణంగా కొన్ని సంవత్సరాల పాటు ప్రజలకు సరిగా తాగునీరు అందని పరిస్థితి ఉంది. పూర్తిగా నాగార్జునసాగర్ కాలువ నీటిపైనే ఈ ప్రాంతం మొత్తం ఆధార పడి ఉంది. సాగర్ కుడి కాలువకు చివరన ఉన్న ప్రత్తిపాడుకు సాగు, తాగునీరు రావాలంటే అధికారులతో పాటు పాలకులు యుద్ధం చేయాల్సి ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో చెరువుల్లోని నీటిని జాగ్రత్తగా వాడవలసిన పరిస్థితులు ఉన్నాయి. అసలే వేసవి కాలం వచ్చింది. ఉన్న చెరువులలో నీరు జాగ్రత్తగా వాడితేనే వేసవిని తట్టుకుని నిలబడగలిగేది. ఈ పరిస్థితుల్లో చెరువులో నీరు బయటకు పోతున్నా అధికారులు చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఇదే పరిస్థితి ఇంకా కొన్ని రోజులు కొనసాగితే ప్రత్తిపాడులో ఉన్న నాలుగు చెరువులలో ఒక చెరువ ఖాళీ అయ్యే అవకాశం ఉంది. మరో చెరువులో చేపలు పట్టడం వల్ల నీరు పూర్తిగా కలుషితమై వినియోగానికి ఉపయోగపడకుండా పోతుంది. వాస్తవానికి పంచాయతీ నిర్వహించే వేలం ద్వారా మాత్రమే చెరువులో చేపలు పట్టాలి. అలాంటిది ఏమీ లేకుండానే ఎవరు అనుమతి ఇచ్చారో ఏమో కాని ఒక చెరువులో బారుకి వలలు కట్టి చేపలు పట్టడం ప్రారంభించారు. ఇంత జరుగుతున్నా అధికారులకు మాత్రం కనిపించక పోవడం ఆశ్చర్యకరం.



చెరువులో వల వేసి చేపలు పడుతున్న దృశ్యం

భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తిని అలవర్చుకోవాలి

● డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ నాయకులు

మంగళగిరి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): యువత భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తిని అలవర్చుకుని మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని డీవైఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. అమరవీరులు భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురు వర్ధంతిని పురస్కరించుకుని మంగళగిరి గాలిగోపురం వద్ద గల భగత్‌సింగ్ విగ్రహానికి డీవైఎఫ్ఐ నేతలు పూలమాల వేసి జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ, సీపీఎం నేతలు ఎస్ గణేష్, ఎం నాగేశ్వరరావు, ఎం బాలాజీ, జేవీ రాఘవులు, జవహర్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

● గాలిగోపురం వద్ద గల భగత్‌సింగ్ విగ్రహానికి ఏఐవైఎఫ్ నేతలు నివాళి అర్పించారు. ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు జాలాది నవీన్, ఇంటూరి గోపిరాజు మాట్లాడుతూ పోరాట యోధులైన భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురులు ఉరితాడునే పూలమాలగా మెడలో వేసుకుని దేశం కోసం ప్రాణాలను త్యజించారని, ఆ ముగ్గురు త్యాగమూర్తులకు భారతావని ఎప్పుడూ రుణపడి ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నేతలు ప్రవీణ్, శ్రీకాంత్, చైతన్య, దాసు, రాజశేఖర్, విజయ మణికంఠ, గణేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఏఐవైఎఫ్ నాయకులు

ఐద్వా రాష్ట్ర కార్యాలయంలో..

తాడేపల్లి (కొలనుకొండ), మార్చి 23 (ఆంధ్రజ్యోతి): కొలనుకొండలోని ఐద్వా రాష్ట్ర కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి, సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభావతి మాట్లాడుతూ భారత జాతీయ ఉద్యమ నాయకత్వం రాజీ ధోరణిలో ఉన్న సమయంలో రష్యాలో లెనిన్ సారథ్యంలో సోషలిస్టు విప్లవం విజయవంతమైందని ఆ ప్రభావం భారతదేశంపై కూడా పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభావతి, సావిత్రి, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దుగ్గిరాల సీపీఎం కార్యాలయంలో..

దుగ్గిరాల, మార్చి 23: స్థానిక సీపీఎం కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం నేత ఈమని అప్పారావు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేసి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్‌ను యువత స్ఫూర్తిగా తీసుకుని కులమతాలకతీతంగా దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపించేందుకు తోడ్పడాలన్నారు. జెట్టి బాలరాజు, గొర్రిపాటి శ్రీనివాసరావు, స్టాలిన్, బ్రహ్మేశ్వరరావు, అమ్మిరెడ్డి, రాజేష్, ప్రవీణ్, ప్రసాద్ తదిరులు పాల్గొన్నారు.

తాడేపల్లి నగరాన్ని మురుగు నుంచి బయటపడేయాలి

● సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పీ మధు



ప్రసంగిస్తున్న సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పీ మధు

తాడేపల్లి టౌన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): కొత్తగా నిర్మితమవుతున్న నవ్య నగరం తాడేపల్లి అని ఈ నగరాన్ని మురుగు సమస్య నుంచి ప్రభుత్వం బయట పడేయాలని మాజీ రాజ్యసభ సభ్యుడు సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పీ మధు అన్నారు. తాడేపల్లి ఆశ్రమం రోడ్డులో అమరావతి ఇస్కాన్ సమీపంలో ఆదివారం సదస్సు నిర్వహించారు. తాడేపల్లి బైపాస్ రోడ్డు ఆయా గ్రామాల్లో మురుగునీటి సమస్య, తదితర 17 డిమాండ్లు పరిష్కరించాలని ప్రసంగించారు. మధు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నగరాల కంటే నాలుగు రెట్ల పన్నులు అదనంగా వసూలు చేస్తున్న తాడేపల్లిలో సౌకర్యాలు కల్పించడంలో మాత్రం ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఇక్కడ నివాసం ఉంటున్న ప్రజలు అపార్టుమెంట్ల నుంచి మురుగు బయటకు పోవడానికి దారి లేక దోమలతో సహవాసం చేస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక పంట కాలువలు సైతం మురుగు నీరు, వ్యర్థాలతో నిండిపోయాయని రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. భూగర్భ జలాలు పాడైపోయి ఈ నీళ్లు మాకొద్దు బాబోయ్ అనే పరిస్థితి దాపురించిందన్నారు. ఈ ప్రాంతంలో రైతు బజారు ఏర్పాటు చేయాలని కోరారు. లోకేశ్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. ఆంధ్రరత్న పంపింగ్ స్కీమ్ కాలువ మూసీ నదిలా తయారైందని ఈ తదితర విషయాలపై స్థానిక మంత్రి లోకేశ్‌ను కలిసేందుకు ప్రజలు, రైతులందరూ సిద్ధం కావాలని మధు పిలుపునిచ్చారు. పట్టణ పౌర సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ చిగురుపాటి బాబూరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని నిర్మాణాలతో పాటు పెద్ద ఎత్తున షాపింగ్ కాంప్లెక్స్‌లు ఈ ప్రాంతంలో రాబోతున్నాయన్నారు. ప్రభుత్వం అధికారులు సరియైన చర్యలు తీసుకోకపోతే మోద్రన్ స్లమ్ ఏరియాగా మారుతుందని ఎద్దేవా చేశారు. కుంచనపల్లి, అవంతి అపార్టుమెంట్ నివాసి జొన్నవిత్తుల శేషయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో అమరావతి ఇస్కాన్ ప్రెసిడెంట్ వినోద్‌కుమార్, అడుసుమిల్లి సత్యనారాయణ, పిన్నమనేని మురళీకృష్ణ, చిగురుపాటి బాబూరావు, శివరామిరెడ్డి, లక్ష్మయ్య, జొన్నా శివశంకరరావు పాల్గొన్నారు.

నేడు అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

ప్రత్తిపాడు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల పోస్టులకు సంబంధించి ఈ నెల 24వ తేదీన గుంటూరులోని మహిళా ప్రాంగణంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని సీడీపీవో సుజాతా దేవి తెలిపారు. ఆయా పోస్టులకు సంబంధించి ప్రత్తిపాడు మండలంలోని నడింపాలెం ఎస్సీ కాలనీ, యనమదల శివాలయం సెంటర్, పాతమల్లాయపాలెం ఓసీ-1, గనికపూడి డీడబ్ల్యూ, పెదనందిపాడు మండలంలోని పెదనందిపాడు బీసీ-1, ఏబీపాలెం, వరగాని బీసీ, వట్టిచెరుకూరు మండలంలోని ముట్లూరు వడ్డెరపాలెం, చమళ్లమూడి బీసీ, కొర్నెపాడు డీడబ్ల్యూ-1, ముట్లూరు సౌత్, చింతపల్లిపాడు మెయిన్ గుంటూరు రూరల్ మండలపరిధిలోని వెంగళాయపాలెం ఎస్సీ-2లకు ఆయా పోస్టులకు, గుంటూరు రూరల్ మండలం మల్లరం అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్త పోస్టుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించడంతో పాటు వారికి కాల్ లెటర్‌లు కూడా పంపించారు. వారంతా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆమె తెలిపారు.

సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాశం రామారావు



ప్రజా చైతన్య యాత్రలో పాల్గొన్న సీపీఎం శ్రేణులు

మంగళగిరి సిటీ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాల్సిందేనని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాశం రామారావు డిమాండ్ చేశారు. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజాచైతన్య యాత్రలు ఆదివారం నాటికి మూడో రోజుకు చేరుకున్నాయి. సీపీఎం నేతలు రెండు బృందాలుగా ఏర్పడి ఆంజనేయకాలనీ, ఒకటి, రెండు వార్డుల్లో పర్యటించారు. ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుని అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని చెప్పిన కూటమి పెద్దలు అధికారంలోకి వచ్చాక ప్రజలపై రూ.16 వేల కోట్ల విద్యుత్ భారాలను మోపారని విమర్శించారు. మంగళగిరి నియోజకవర్గంలో 22 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పిన మంత్రి నారా లోకేశ్ ఆ హామీని అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ఇళ్ల పట్టాలు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25వ తేదీన ఎంటీఎంసీ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నేతలు బాలకృష్ణ, కమలాకర్, ఎం బాలాజీ, కే శ్రీనివాసరావు, కే వెంకటేశ్వరరావు, టీ హేమ సుందరరావు, ఎస్ కోటేశ్వరరావు, కే బుజ్జిబాబు, రాజు మోహన్, ఎస్కే బాబూలాల్, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానదిలో దూకిన యువకుడు



షేక్ సుభాని (ఫైల్ ఫొటో)

విజయవాడ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): తల్లితో కలిసి బైక్‌పై బంధువుల వద్దకు వెళుతున్న యువకుడు ప్రకాశం బ్యారేజి వద్ద బైక్‌ను రోడ్డు పక్కన నిలిపి కృష్ణానదిలో దూకిన ఘటన ఆదివారం జరిగింది. యువకుడి తల్లి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, చిన కోండ్రుపాడు గ్రామానికి చెందిన షేక్ మస్తాన్‌బీ భర్త, ఇద్దరు కుమారులతో ఉంటున్నారు. భార్యాభర్తల మధ్య విభేదాలు రావటంతో ఆరు నెలల నుంచి ఆమె ఇద్దరు కుమారులతో కలిసి ఇబ్రహీంపట్నం, వీటీపీఎస్ రోడ్డు, ఖాజీమాన్యం ఏరియాలోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. ఆమె పెద్ద కుమారుడు షేక్ సుభాని (20) మతిస్థిమితం లేదు. ఈ క్రమంలో సుభాని స్నేహితుడు హుస్సేన్ బుడే ఏడాది క్రితం అనారోగ్య కారణంగా చనిపోయాడు. అప్పటి నుంచి సుభాని మానసిక వ్యధకు గురై పిచ్చిపిచ్చిగా వ్యవహరిస్తూ ఇంట్లో నుంచి బయటకు వెళ్లి ఒకటి రెండు రోజుల తరువాత వస్తున్నాడు. ఈ క్రమంలో మస్తాన్‌బీ ఆదివారం సుభానితో కలిసి బండిమీద కృష్ణలంకలో ఉన్న సోదరి వద్దకు బయలుదేరింది. ప్రకాశం బ్యారేజీ వద్దకు వచ్చేసరికి సుభాని బైక్‌ను రోడ్డు పక్కన పార్కింగ్ చేసి పరుగెత్తుకుంటూ వెళ్లి 63, 64 ఖానాల వద్ద నదిలోకి దూకాడు. దీంతో ఆమె పెద్దగా కేకలు వేయగా ఆ ప్రదేశంలో ఉన్న ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది పోలీసులు ఘటనా ప్రాంతానికి వెళ్లి వివరాలు తెలుసుకుని సుభాని కోసం నదిలో వెతికారు. అతని ఆచూకీ లభించలేదు. సుభాని తల్లి మస్తాన్‌బీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సుభాని కోసం గాలిస్తున్నారు.

రాత్రి బడితో నిరక్షరాస్యత తగ్గుతుంది

● ఉల్లాస్ కేంద్ర స్పెషల్ ఆఫీసర్ కుల్దీప్‌కుమార

తాడికొండ, మార్చి 23(ఆంధ్రజ్యోతి): రాత్రి బడిలో విద్యనభ్యసించటం ద్వారా నిరక్షరాస్యత తగ్గుతుందని ఉల్లాస్ కేంద్ర స్పెషల్ ఆఫీసర్ కుల్దీప్‌కుమార తెలిపారు. ఆదివారం మండలంలో ఉల్లాస్ వయోజన విద్య రాత్రి బడిలో చదువుకున్న మహిళలకు పరీక్షలు నిర్వహించారు. పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా కేంద్ర, రాష్ట్ర ఉల్లాస్ వయోజన విద్య అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలపరిధిలో డ్వాక్రా మహిళల్లో పూర్తిగా చదువురాని వారు 510మందిని గుర్తించినట్లు తెలిపారు. మొదటి బ్యాచ్‌లో ఈ 510 మందికి 51 అంగన్‌వాడీ కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సంతకాలు చేయటం, లెక్కలు చేయటం, చదవటం, రాయటం వంటివి రాత్రి బడిలో నేర్పుతారని తెలిపారు. కార్యక్రమంలో డీడీ జగన్మోహన్‌రావు, సూపర్‌వైజర్ ఓంకార్ శిరీషా, దాసరి వెంకటస్వామి, ఏపీఎం సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.



ఫిరంగిపురం అంగన్‌వాడీ సెంటర్‌లో పరీక్షలు రాస్తున్న వయోజనులు

వయోజనులకు అక్షరాస్యతపై పరీక్షలు

ఫిరంగిపురం, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో నిరక్షరాస్యులకు అక్షరాస్యతపై ఆదివారం స్థానిక అంగన్‌వాడీ సెంటర్లలో పరీక్షలు నిర్వహించారు. 2024 నవంబరు నుంచి ఈ నెల 22వ తేదీ వరకు వయోజనులకు చదవటం, రాయటం, లెక్కలు చేయటం నేర్పించారని ఏపీఎం నాగేశ్వరరావు తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు రాశారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షకులు చలపతిరావు, ఈవో పీఆర్డీ వెంకటేశ్వర్లు, తదితర వెలుగు సీసీలు పాల్గొన్నారన్నారు.

నియోజకవర్గాల పునర్విభజన పేరిట దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం

● సీపీఎం జిల్లా కార్యదర్శి కార్యవర్గసభ్యుడు అప్పారావు

దుగ్గిరాల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): దేశంలో నియోజకవర్గాల పునర్విభజన పేరుతో దక్షిణాదిరాష్ట్రాలకు, బీజేపీ తీరని అన్యాయం తలపెడుతోందని జిల్లా సీపీఎం కార్యనిర్వాహక కార్యవర్గసభ్యుడు ఈమని అప్పారావు అన్నారు. దుగ్గిరాలలోని సీపీఎం కార్యాలయావరణలో ఆదివారం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అప్పారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోపాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా కూటమి అడుగులు వేయాలన్నారు. దేశంలో దళితులు మైనార్టీలపై దాడులు పెరిగాయని, కార్పొరేట్‌కు అనుగుణంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్నారు. రాజకీయప్రయోజనాల కోసం కాకుండా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని టీడీపీ, జనసేన వైసీపీలు అడుగులు వేయాలన్నారు.

టెక్నాలజీ అభివృద్ధికి కూటమి కృషి

● ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ



ప్రతిభా పత్రాలు అందజేస్తున్న మన్నవ మోహనకృష్ణ

వట్టిచెరుకూరు, మార్చి 23(ఆంధ్రజ్యోతి): టెక్నాలజీ అంటే మక్కువ చూపే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేశ్‌లు రాష్ట్రంలో టెక్నాలజీ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ చెప్పారు. గుంటూరులోని మలినేని లక్ష్మయ్య ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్‌బీఎల్, సీ-డాక్, జేఎన్‌టీయూకే ఆధ్వర్యంలో నిర్వహించిన 'సైబర్ సెక్యూరిటీ- ఆర్థిక నిర్ణయాల కోసం డేటా విశ్లేషణ' అనే అంశంపై ఆదివారం జరిగిన హ్యాకథాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ, ఆర్టీజీఎస్‌పై అమలు చేస్తున్న విధానాల గురించి విద్యార్థులతో చర్చించారు. భవిష్యత్తులో రానున్న నూతన ఆవిష్కరణల గురించి వివరించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక విప్లవంలో ఆంధ్రప్రదేశ్ నూతన ఆవిష్కరణల కేంద్రంగా రూపుదిద్దే దిశగా మంత్రి లోకేశ్ చర్యలు చేపడుతున్నారని మోహనకృష్ణ వివరించారు. ఫైనాన్స్ టెక్నాలజీ, ఏఐలో మంచి భవిష్యత్తు ఉందని, విద్యార్థులంతా కష్టపడాలని అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో మలినేని లక్ష్మయ్య ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ రజక కల్యాణ మండపం ప్రారంభోత్సవం



కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న మున్నూరు భాస్కరయ్య

తాడేపల్లి (ఉండవల్లి), మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం ఉండవల్లి గ్రామకమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన చిట్యాల ఐలమ్మ రజక కల్యాణ మండపాన్ని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మున్నూరు భాస్కరయ్య ఆదివారం ప్రారంభించారు. వల్లభాపురం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో భాస్కరయ్య మాట్లాడుతూ ఈ కల్యాణ మండపం పేద మధ్యతరగతి బలహీన వర్గాలకు విద్య, విజ్ఞాన సాంస్కృతిక కేంద్రంగా విరాజిల్లడమే కాక, ఈ ప్రాంత ప్రజలందరికీ ఉపయోగకరమన్నారు. గుంటూరు జిల్లా బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ అధికారి సుమిత్రాదేవి మాట్లాడుతూ ఈ కల్యాణ మండపం గుంటూరు ప్రాంత ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రజక ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాకర్ల రాము మాట్లాడుతూ రజకులందరూ ఐక్యంగా కల్యాణమండపం నిర్మించుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. వల్లభాపురం శంకర్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేశ్ మండప నిర్మాణంలో సహాయ సహకారాలు అందించి రజకవృత్తిదారులపై వారికున్న చిత్తశుద్ధి నిరూపించుకున్నారన్నారు. కార్యక్రమంలో తెనాలి మున్సిపల్ కౌన్సిలర్ వీర్లపాటి విజయలక్ష్మి, అమరావతి రాజధాని ప్రాంత రైతు నాయకులు కళ్లం రాజశేఖర్‌రెడ్డి, జంగాల సాంబశివరావు, వల్లభాపురం వెంకటేశ్వరరావు, నూతక్కి శ్రీనివాసరావు, కళ్లం సంజీవరెడ్డి, ఉండవల్లి పార్థసారధి, బొజ్జా సుబ్బారావు, జొన్నా రామలింగేశ్వరరావు, ఓలేటి శ్రీనివాసరావు, కొండూరి వెంకటేశ్వరరావు, మునిపల్లె సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో రంజాన్ తోఫా పంపిణీ



రంజాన్ తోఫా అందిస్తున్న పాతర్ల రమేష్, మహమ్మద్ ఇబ్రహీం తదితరులు

తాడేపల్లి టౌన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పట్టణంలోని నులకపేటలో మంగళగిరి గుడ్‌విల్ ముస్లిం సంక్షేమ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో ఆదివారం పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ హాజరై 200 మంది ముస్లింలకు తోఫా అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు లోకేశ్‌ల స్ఫూర్తితో ఇబ్రహీం 11సంవత్సరాల నుంచి గుడ్‌విల్ ముస్లిం సంక్షేమ కమిటీ తరఫున పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త సయ్యద్ అహ్మద్ అన్సారీ, సయ్యద్ షాహీనా దంపతులు, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, టీడీపీ మైనార్టి సెల్ నాయకులు షేక్ అయూబ్, సమీర, సుభాని, బాజి, ఇస్మాయిల్, జిన్నా, అబ్దుల్లా, హసీనా తదితరులు పాల్గొన్నారు. మతగురువు ఫయాజ్ (ఢిల్లీ) ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

మంగళగిరి సిటీ, మార్చి 23(ఆంధ్రజ్యోతి): పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎర్రబాలెంలోని మస్జీద్-ఏ-మొహమ్మద్ ఆవరణలో ఆదివారం పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన నాయుడు శ్రీనివాసరావు అండ్ సన్స్ ఆర్థిక సహకారంతో ఒక్కో కుటుంబానికి పది కిలోల బియ్యం, గోధుమ పిండి, లీటరు నూనె, అరకిలో కందిపప్పు, అరకిలో పంచదార, అరకిలో సేమియా, అరకిలో సగ్గుబియ్యం, కిలో ఉల్లిపాయలు, 200 గ్రాముల డాల్డా, కారం, ఉప్పు, పసుపు ప్యాకెట్లను 25 కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, నీలం అంకారావు, కర్నాటి శివసత్యనారాయణ, ఫిరోజ్ ఖాన్, గడదాసు రంగారావు, దానబోయిన శివశంకరరావు, యలమంచిలి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

కాష్వి ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో వేసవి శిక్షణ తరగతులు

తాడేపల్లి టౌన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): దాదాపు సంవత్సర కాలంగా పుస్తకాలతో కుస్తీపట్టి పరీక్షలు రాసి అలసిపోయిన విద్యార్థులకు ఆటవిడుపుగా ఉండేందుకు వారిలో అంతర్లీనంగా దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీసే ఉద్దేశంతో తాడేపల్లిలోని కాష్వి ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 1 నుంచి మే 31 వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు డైరెక్టర్ ఎస్ఎల్ కాంత్ శనివారం తాడేపల్లి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణలో భాగంగా ఫ్రీహ్యాండ్ డ్రాయింగ్, పెన్సిల్ షేడింగ్, కార్టూన్ డ్రాయింగ్, పెయింటింగ్, మండల ఆర్ట్, ఫొటోషాప్ డిజైనింగ్‌తో పాటు ప్రస్తుతం ఏటా నిర్వహించే టెక్నికల్ గ్రేడ్ లోయర్, హయ్యర్ పరీక్షలకు, టెక్నికల్ ఉపాధ్యాయుల సర్టిఫికెట్ కోర్సులకు కూడా ప్రత్యేక శిక్షణ తరగతులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తామని చెప్పారు. కుంచనపల్లిలోని రెడ్ల రామాలయం వద్ద ఉన్న ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్‌ను సంప్రదించాలని వివరాలకు 9618643653 నెంబరుకు డయల్ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ మృతులకు కాశీలో పిండ ప్రదానం

తెనాలి, మారీసుపేట, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): తెనాలి పరిసర ప్రాంతాలలో అనాథలుగా మృతి చెందిన వారికి శ్రీశివలింగేశ్వరస్వామి భక్త బృంద సేవా సమితి అధ్యక్షుడు కుర్రా శ్రీను మిత్ర బృందం దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారు. దహన సంస్కారాలు పూర్తి చేసిన మృతుల అస్థికలను భద్ర పరిచిన వీరు వాటిని ఆదివారం కాశీకి తీసుకువెళ్లి అక్కడ గంగానదిలో నిమజ్జనం చేసి, మణికర్ణిక ఘాట్ వద్ద మృతుల ఆత్మశాంతి కోసం శాస్త్రోక్తంగా పిండ ప్రదానం చేశారు. కార్యక్రమంలో భక్త బృందం సభ్యులు ఎస్.రాంబాబు, ఎం.తేజాబాబు, ఏ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్న మంత్రి మనోహర్

తెనాలి, మారీసుపేట, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొననున్నారని మునిసిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. పురపాలక సంఘానికి సంబంధించి 15వ గ్రాంట్స్‌తో నూతనంగా కొనుగోలు చేసిగా రెండు ట్రాక్టర్లు, ఒక జేసీబీ, మూడు కాంపాక్టర్లను ప్రారంభించనున్నారని, శివాజీచౌక్‌లో రోడ్డు విస్తరణ పనులు పునఃప్రారంభించి, స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో నిర్వహించిన స్వచ్ఛ చాలెంజింగ్ వార్డుల కాంపిటీషన్‌లో ఉత్తమ వార్డులుగా ఎన్నికైనవారిని సన్మానిస్తారని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, వార్డు మెంబర్లు, కో - అప్షన్ మెంబర్లు పాల్గొననున్నారని కమిషనర్ శేషన్న ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

సినీ పరిశ్రమ అభివృద్ధిలో మా ఏపీని గుర్తించాలి

● దిలీప్‌రాజా

తెనాలి అర్బన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): సినీ పరిశ్రమ అభివృద్ధిలో మా ఏపీ సంఘాన్ని కూడా గుర్తించాలని సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు దిలీప్‌రాజా కోరారు. సుల్తానాబాద్‌లోని మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి తెలంగాణాలో ఉంటున్న సినీ పెద్దలను ఆహ్వానించి ఇక్కడ ఉన్న పరిశ్రమ అభివృద్ధి కాంక్షించే వారిని గుర్తించలేదన్నారు. ఏపీ ఫిల్మ్ చాంబర్‌కు నిర్మాత రత్నం అధ్యక్షుడిగా ఉన్నారని, నూతన విధానంపై ఆయన సలహా కూడా తీసుకోవాలన్నారు. రాష్ట్ర విభజన జరిగిన సమయంలో మా ఏపీ సంఘం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగానే ప్రారంభించామన్నారు. తమ సంస్థకు గుర్తింపులేదని కొందరు ప్రచారం చేయడాన్ని ఖండించారు. మణివరన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత డిప్యూటీ కమిషనర్ మృతి



అంకినీడు ప్రసాద్‌బాబు (ఫైల్)

పొన్నూరు టౌన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): దేవదాయ శాఖ విశ్రాంత డిప్యూటీ కమిషనర్ వెన్నం అంకినీడు ప్రసాద్ బాబు (80) ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు 11వ వార్డుకు చెందిన అంకినీడు ప్రసాద్‌బాబు దేవదాయశాఖలో కార్యనిర్వాహణాధికారిగా విధులలో చేరి అంచెలంచెలుగా పదోన్నతిని పొందారు. అసిస్టెంట్ కమిషనర్‌గా, డిప్యూటీ కమిషనర్‌గా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాల్లో పనిచేశారు. సమాజసేవపై ఆసక్తితో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా పలు జోన్లకు చైర్మన్‌గా, జిల్లా గవర్నర్‌గా వ్యవహరించారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి సన్నిహితుడిగా అంకినీయుడు ప్రసాద్ బాబుకు పేరుంది. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. అంకినీడు ప్రసాద్ బాబు మృతికి పట్టణ ప్రముఖులు, దేవదాయశాఖ ఉద్యోగులు నివాళులర్పించారు.

పొన్నూరు ప్రగతికి సహకారమందిస్తాం

● కేంద్రసహాయ మంత్రి పెమ్మసాని

● 24మందికి రూ.13లక్షల సీఎం రిలీఫ్ ఫండ్



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే నరేంద్రకుమార్ తదితరులు

పొన్నూరు టౌన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు ప్రగతికి సంపూర్ణ సహకార మందిస్తామని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఆదివారం పొన్నూరు పురపాలక సంఘంలో పట్టణ, మండలానికి చెందిన 24మంది లబ్ధిదారులకు రూ.13లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పొన్నూరు పట్టణ సమస్యలను కేంద్ర సహాయ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా పట్టణ వాసుల చిరకాలవాంఛ అయిన ఆటోనగర్ ఏర్పాటు, పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్ట్ సౌకర్యం వంటి సమస్యలను వివరించారు. వైసీపీ పాలకుల అసంబద్ధ నిర్ణయం వల్ల పురపాలక సంఘంకు ఎన్నికలు నిలిచిపోవడంతో ఆర్థిక సంఘం నిధులు విడుదల కావడంలేదని పొన్నూరు ప్రగతికి అవసరమైన నిధులు అందజేయాలని కోరారు. అనంతరం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆటోనగర్ ఏర్పాటుకు అవసరమైన స్థల సేకరణకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు చెప్పారు. అమృత్ పేజ్-2 పథకం ద్వారా ఇంటింటికి తాగు నీటి కుళాయిలు అందించి తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రైళ్ల హాల్టు విషయంలో రైల్వే అధికారులను సంప్రదించి సాధ్యాసాధ్యాలను పరిశీలించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వ బకాయిలను చెల్లించడమే కాకుండా పాలనను గాడిలోపెట్టి రాష్ట్రాభివృద్ధికి బాటలు వేస్తుందని కేంద్రసహాయ మంత్రి చంద్రశేఖర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త వడ్రాణం మార్కండేయబాబు, మునిసిపల్ కమిషనర్ ముప్పాల రమేష్‌బాబు, పట్టణ, మండలానికి చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ముస్లింలలో పేదరిక నిర్మూలనకు కృషి

● కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

పొన్నూరు టౌన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ముస్లింలలో పేదరిక నిర్మూలనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పొన్నూరు అంజుమన్ ఎ అంజుమన్ ఇస్లామియా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యునికేషన్‌శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ పొన్నూరు పట్టణంలో ముస్లింల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు చెప్పారు. ఆగిపోయిన షాదీఖానా, ఆటోనగర్ గురించి ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తన దృష్టికి తీసుకువచ్చారని వీటికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వైసీపీ పాలనతో ఆగిపోయిన అభివృద్ధిని కొనసాగిస్తూ ఏపీ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని కొనియాడారు. దేశంలో ఏ రాష్ట్రానికి ఇవ్వనంతగా కేంద్రం రాష్ట్రానికి నిధులు అందజేసి ఆక్సిజన్ అందిస్తుందని తెలిపారు. మరో ముఖ్య అతిథి ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ మాట్లాడుతూ అంజుమన్ కమిటీ ఏకగ్రీవం కావడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. మసీదులను రాజకీయాలకు దూరంగా ఉంచాలని కోరారు. గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో నిర్మాణం ప్రారంభించిన ఇటికంపాడు రోడ్డులోని షాదీఖానా వైసీపీ పాలకుల నిర్లక్ష్యంతో నిలిచిపోయిందని, దీని నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా షాదీఖానాలలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటుస్తామని చెప్పారు. మరో ముఖ్య అతిథి గుంటూరు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రూ.ఐదు వేల నాలుగు వందల కోట్లను ముస్లింల సంక్షేమం కోసం బడ్జెట్లో కేటాయించిందన్నారు. కార్యక్రమంలో అంజుమన్ కమిటీ అధ్యక్షుడిగా మగ్బుల్‌బేగ్ ప్రధాన కార్యదర్శిగా షేక్ బాబీ, గౌరవాధ్యక్షుడిగా మహ్మద్ తదితరులు ప్రమాణస్వీకారం చేశారు. సభలో మైనార్టీ విభాగం కార్యదర్శి మోసీన్, జనసేన సమన్వయ కర్త వడ్రాణం మార్కండేయబాబు, ముస్లీం నాయకులు పఠాన్ అహ్మద్‌ఖాన్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, బాజీసాహెబ్, పట్టణ ప్రముఖులు, ముస్లీం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, మతపెద్దలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

వైద్యశిబిరాలతో దీర్ఘకాలిక రోగాలను గుర్తించవచ్చు

● రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

కొల్లిపర, మార్చి 23(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం వలన దీర్ఘకాలిక రోగాలను గుర్తించవచ్చునని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం కొల్లిపర పాల ఉత్పత్తిదారుల కల్యాణ మండపంలో ఫినిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. తహసీల్దార్ సిద్ధార్థ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు వలన పేదప్రజలకు మేలు జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్యశిబిరాలు నిర్వహించి పేదప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న శంకర్ కంటి ఆసుపత్రి బృందాన్ని మనోహర్ అభినందించారు. అనంతరం శిబిరంలో 146 మంది స్త్రీలు, 160 మంది పురుషులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 100 మందికి శుక్లాలు తీయించుకోవాలని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, నాయకులు అడపా నారాయణరెడ్డి, భీమవరపు కిశోర్‌రెడ్డి, యర్రు వెంకయ్యనాయుడు, పెరికల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్న మునిసిపల్ కమిషనర్ శేషన్న, టీడీపీ పట్టణాధ్యక్షుడు హరిప్రసాద్, ట్రస్ట్ చైర్మన్ ఖలీల్ తదితరులు

పేద ముస్లిం మహిళలకు చీరల పంపిణీ

తెనాలి, మారీసుపేట, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): పేద ముస్లిం మహిళలకు డాక్టర్ జాఫర్ సాదిక్ ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు చీరలను పంపిణీ చేశారు. స్థానిక చినరావూరులో ఆదివారం పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా డాక్టర్ జాఫర్ సాదిక్ ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ షేక్ ఖలీల్ ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలు 1000 మందికి చీరలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మునిసిపల్ కమిషనర్ బండి శేషన్న, ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఇస్మాయిల్ బేగ్, తెలుగుదేశం పార్టీ పట్టణాధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్‌లు పాల్గొని మహిళలకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ షేక్ ఖలీల్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావు, ది కాకతీయ కో ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడు డీఎల్ కాంతారావు, బీజేపీ నాయకులు కఠారి వాసుదేవ నాయుడు, షేక్ నఫీజ్, షేక్ రఫీ, షేక్ నసీం, పి.రవి, అబ్దుల్ రవూఫ్, గోలి లక్ష్మీనారాయన, కోటేశ్వరావు, కూటమినాయలకులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ బిల్లు ఉపసంహరించుకోవాలి'

పొన్నూరు టౌన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ బిల్లును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఉపసంహరించుకోవాలని మాల యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పొందుగల చైతన్య డిమాండ్ చేశారు. ఆదివారం మాల యువసేన ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు వ్యతిరేకంగా పొన్నూరు ఐలాండ్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. వర్గీకరణ బిల్లు ఉపసంహరించుకోకపోతే గ్రామాల్లో మాలలను ఏకతాటిపైకి తెచ్చి పోరాడనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎస్సీ వర్గీకరణపై హర్షం

తెనాలి అర్బన్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ చట్టం ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. బస్టాండ్ సెంటర్‌లో ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మందకృష్ణ మాదిగల ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి ఆదివారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మేకల సురేష్, కమలకర్, సుద్దపల్లి నాగరాజు, ఎన్.రమేష్, వినయ్‌కుమార్, బోసుబాబు పాల్గొన్నారు.

ఇఫ్తార్‌లో పాల్గొనడం సంతోషంగా ఉంది

● మంత్రి మనోహర్

తెనాలి రూరల్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలుంటున్న ముస్లింలతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొనడం సంతోషంగా ఉందని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అమరావతి ప్లాట్స్ వద్ద మైక్ జానీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్‌కు మంత్రి మనోహర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం విందులో స్వయంగా వడ్డించారు. నిర్వాహక సభ్యులు, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గాయత్రిదీప మహాయజ్ఞం

పొన్నూరు టౌన్ (చేబ్రోలు), మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని నారాకోడూరులోని గాయత్రి శక్తిపీఠంలో ఆదివారం శ్రీగాయత్రి దీప మహాయజ్ఞం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా గోపూజ నిర్వహించి వేయి ఏనిమిది కలశాలతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం పీఠంలో నిర్మించిన నూట ఎనిమిది కుండములతో గాయత్రిదీప మహాయజ్ఞం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వృద్ధాప్య సమస్యలు ఎదుర్కొనేందుకు నడక అవసరం

డాక్టర్ శారద



డాక్టర్ శారదను సన్మానిస్తున్న సభ్యులు

తెనాలి అర్బన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): వృద్ధాప్యంలో వచ్చే సమస్యలు ఎదుర్కొనేందుకు నడక తప్పనిసరి అవసరమని డాక్టర్ శారద పేర్కొన్నారు. వాకర్స్ క్లబ్-2 సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. క్లబ్ సభ్యులకు బీపీ, షుగర్ పరీక్షలు చేసి ఉచిత సలహాలు అందించారు. వృద్ధాప్యంలో వచ్చే సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా ఆమె అందిస్తున్న సేవలను కొనియాడుతూ సభ్యులు ఘనంగా సన్మానించారు. వేజండ్ల ఉమామహేశ్వర్, మురహరిరావు, భుజంగరావు, అనురాధ, జ్యోతి, పద్మశ్రీ పాల్గొన్నారు.

కౌలు రైతుల కోసం కొత్త చట్టం చేయాలి

● మంత్రి మనోహర్‌కు రైతు సంఘం నేతల వినతి

తెనాలి అర్బన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): కౌలు రైతుల కోసం కొత్త చట్టం తేవాలని రైతు సంఘం నేతలు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వినతి పత్రం అందించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో కలిసి చట్టం అవశ్యకతను వివరించారు. కౌలు రైతుల కోసం సరైన చట్టం లేకపోవడం వలన కష్టాలు పడుతున్నారని తెలిపారు. పంట రుణాలు, ఈ-క్రాప్ విధానం, పరిహారం వంటి ప్రభుత్వ సదుపాయాలు చేరడం లేదని చెప్పారు. ఎన్నికలలో కూటమి నాయకులు ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. రైతు సంఘం ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిబాబు, జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు, ములకా శివసాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ న్యాయ సలహాదారుగా కమల్‌కుమార్



తెనాలి రూరల్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఏపీ స్టేట్ ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ న్యాయసలహాదారుడిగా న్యాయవాది నారాయణం కమల్ కుమార్ ఎన్నికయ్యారు. ఆదివారం విజయవాడలోని స్వాతంత్ర్య సమర యోదుల సంఘ కార్యాలయంలో ఏపీ ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెనాలి విశ్రాంత సైనిక సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు మరియు న్యాయవాధి నారాయణం కమల్‌కుమార్‌ను న్యాయసలహాదారునిగా ఎన్నుకున్నారు. ఇప్పటికే జాతీయ మాజీ సైనికుల సమన్వయకమిటీ ఆంధ్ర ప్రదేశ్ శాఖకు కూడా న్యాయసలహాదారుగా కమల్‌కుమార్ పనిచేస్తున్నారు. ఈ పదవిలో మూడు సంవత్సరాల పాటు ఆయన బాధ్యతలు నిర్వహించనున్నారు.

ఎస్సీ వర్గీకణ బిల్లుపై జగన్‌వైఖరి స్పష్టం చేయాలి

● టీడీపీ ఎస్సీసెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు కిరణ్

తెనాలి రూరల్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ బిల్లుపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైఖరిని స్పష్టం చేయాలని జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు సొపాటి కిరణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎస్సీ సెల్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసన మండలిలో వైసీపీ సభ్యులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. జనాభా ప్రాతిపాదికన అమలు చేస్తున్న బిల్లును అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నో ఎళ్లగా ఎస్సీలు అభ్యున్నతికి నోచుకోక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారని చెప్పారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, మరెందరో ఉద్యమకారుల పోరాట ఫలితంగా బిల్లు ఆమోదానికి నోచుకుందన్నారు. వైసీపీ ఎస్సీలపట్ల వ్యవహరిస్తున్న తీరు సరైందికాదన్నారు. ఆ పార్టీలో ఉన్న ఎస్సీలు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. వర్గీకరణ బిల్లును శాసనమండలిలో విజయవంతంగా ఆమోదించేందుకు కృషిచేసిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అత్తోట శరత్, కోపల్లె శ్రీను, రాష్ట్ర ఐటీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మల్లవరపు విజయ్‌కుమార్, గాజులవర్తి సురేష్, సీహెచ్ రాజేంద్రప్రసాద్, డేవిడ్ అబ్రహం, రావూరి ఆనంద్, కొవెవరపు సురేష్, వీరేంద్ర, పినపాటి గోపి తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి డాక్టరేట్

గుంటూరు (విద్య), మార్చి 23 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్ మానే పల్లి అనే అధ్యాపకుడికి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ నాగభూషణ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఆయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ డిపార్టు మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ నేలటూరి సుమన్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. డాక్టరేట్ పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్ మానేపల్లిని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.



సమరయోధులకు నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళి

తెనాలి అర్బన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): దేశం కోసం చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేయడం అనిర్వచనీయమని సీపీఎం నాయకులు కె.బాబుప్రసాద్ పేర్కొన్నారు. చెంచుపేట ప్రజా సంఘాల కార్యాలయంలో ఆదివారం స్వాతంత్ర్య సమర యోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జి.ప్రసాద్, బ్రహ్మానందరెడ్డి, తోటకూర శ్రీనివాసరావు, శివకృష్ణ, ములకా శివసాంబిరెడ్డి, సునీత పాల్గొన్నారు.



ప్రముఖులను సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

ఘనంగా తిరుపతమ్మ తిరునాళ్ల


తెనాలి అర్బన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): నాజరుపేటలో శ్రీగోపయ్య స్వామి శ్రీలక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో 38వ వార్షిక తిరునాళ్ల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఐదు రోజుల పాటు నిర్వహించిన ఉత్సవాలలో పాల పొంగళ్లు, కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఎడ్ల బండ్లు, కనకతప్పెట్లు, విచిత్ర వేషధారణలు, ప్రభతో ఊరేగింపు నిర్వహించారు. న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షుడు కొల్లూరు శ్రీధర్, శిల్పి కాటూరి శ్రీహర్షలను ఘనంగా సన్మానించారు. భక్తులకు అన్నదానం చేశారు. కాటూరి వెంకటేశ్వరరావు, కన్నెగంటి మురళీకృష్ణ, మేడిబోయిన గంగా, మద్ది మల్లికార్జునరావు, శశికుమార్, సుభాష్‌బాబు, శాఖమూరి సురేంద్ర, కమిటీ సభ్యులు ముంగా మహేష్, సాంబశివరావు, నరసింహారావు, నన్నపనేని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల వ్యవస్థాపకుడు బెంజిమెన్‌కు ఘననివాళి

తెనాలి రూరల్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): విద్యాసంస్థల వ్యవస్థాపకుడు బెంజిమెన్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని కొలకలూరులో ఆదిజాంబవ దళిత ఎంప్లాయీస్ సేవా సమితి (డెస్క్) ఆధ్వర్యంలో బెంజిమెన్ చిత్రపటానికి సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పేదల విద్యకు అందించిన సేవలను కొనియాడారు. గ్రామంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉన్నం ఎహెస్కేల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ పోస్టల్ ఉద్యోగి సుద్దపల్లి శరత్, వెంకయ్య, యడ్లపల్లి రవికిరణ్, కె.పాపారావు, వినయ్, సాంబయ్య, జార్జిథామస్, మురళీధర్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ కానిస్టేబుల్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

గుంటూరు కార్పొరేషన్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఎక్సైజ్ కానిస్టేబుల్ మార్పు కోటయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా మైల శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్లుగా జీ.కొండలరావు, కే.రజని, జనరల్ సెక్రటరీగా ఎం.లక్ష్మణరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కే మురళీ నాగవర్మ, జాయింట్ సెక్రటరీలుగా ఆర్ కోటేశ్వరరావు, పాతపాటి రమేష్, ప్రెస్ సెక్రటరీలుగా కోటేశ్వరరావు, రాజు, ట్రెజరర్‌గా సీహెచ్ అనూష నియమితులయ్యారు.



భగత్ సింగ్‌కు నివాళులర్పిస్తున్న యువజన సమాఖ్య నాయకులు

భగత్‌సింగ్‌కు ఘన నివాళి

పొన్నూరు టౌన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి రామారావు అన్నారు. పట్టణంలోని నిడుబ్రోలులో ఆదివారం స్వాతంత్ర్య విప్లవయోధులు భగత్‌సింగ్, రాజ్‌గురువు, సుఖదేవ్‌ల తొంభైనాలుగవ వర్ధంతి వేడుకలు అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో జరిగాయి. స్వతంత్ర్య విప్లవ యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్యం కోసం విప్లవమార్గంలో పోరాటంచేసిన భగత్‌సింగ్ రాజ్‌గురువు, సుఖదేవ్‌ల వీరోచిత పోరాటాల గురించి వారి జీవిత విశేషాల గురించి మననం చేసుకున్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు నిమ్మకాయల దనుర్జి, జాలాది రమణమూర్తి, గురుమూర్తి, చైతన్య, నిరంజన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.